## పూర్ణచందర్‌నాయక్ నాతో అసభ్యంగా ప్రవర్తించేవాడు





# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd


## ప్రభుత్వం పెన్షనర్లకు పెన్షనరీ బెనిఫిట్స్‌ను వెంటనే అమలు చేయాలి





Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 183 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- సోమవారం 30 జూన్ 2025




## ఎంఐఎస్‌ఏ కింద ఎవరినైనా అరెస్ట్ చేయవచ్చు..!

☛మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ 29(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'మన్‌కి బాత్' ద్వారా దేశ ప్రజలతో సంభాషించారు. ఇందులో ప్రధాని మోదీ 1971 ఎమర్జెన్సీ పరిస్థితి మిగతావి 2లో

# ఏపీలో సుపరిపాలన..

- ☛జులై 2 నుంచి ఇంటింటికీ వెళ్దాం : నేతలకు చంద్రబాబు పిలుపు
- ☛మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజలతో మమేకం అవ్వాలి
- ☛పనితీరు తప్పకుండా మార్చుకోవాలి
- ☛లేకుంటే అంతే సంగతులు
- ☛ఇక నిత్యం ఎమ్మెల్యేలతో మాట్లాడుతా
- ☛ఎప్పటికప్పుడు సర్వే చేయిస్తున్నా
- ☛కొందరు బాగానే పని చేస్తున్నారు
- ☛పార్టీ నేతలతో సీఎం చంద్రబాబు విస్తృత స్థాయి సమావేశం



**మంగళగిరి,జూన్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర ప్రభుత్వ సహకారంతో పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం.. ఎట్టి పరిస్థితుల్లోనూ 2027లోగా ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తాం.. అని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ ప్రాజెక్టుకు కేంద్రం ?12,500 కోట్లు ఇచ్చిందని చెప్పారు. ఈ మేరకు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో మిగతావి 2లో



## పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించిన అమిత్ షా

**నిజామాబాద్,జూన్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా నేడు లాంచనంగా ప్రారంభించారు.. నేటి మధ్యాహ్నం హైదరాబాద్ చేరుకున్న ఆయన అక్కడ నుంచి హెలికాప్టర్ లో ఇందూరుకి వచ్చారు. అనంతరం పసుపు బోర్డు ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించారు. అలాగే పసుపు బోర్డు కార్యా లయంలో ఏర్పా టు చేసిన పసు పు ఉత్పత్తులను పరిశీలించారు. మిగతావి 2లో

## పార్లమెంట్ నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జుల నియామకం..



**హైదరాబాద్,జూన్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పునర్వ్యవస్థీకరణ చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. పార్టీ బలోపేతానికి భాగంగా, ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి ప్రత్యేకంగా ఇన్‌చార్జ్‌లను నియమిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక నిర్ణయం తీసుకున్నారు.మొత్తం 17 పార్లమెంట్ నియోజకవర్గాలకు ఒక్కో వైస్ ప్రెసిడెంట్, ముగ్గురు జనరల్ సెక్రటరీలను నియమించే విధంగా పార్టీ కార్యక్రమాన్ని రూపొందించింది. ఈ నేపథ్యంలో, ఆదిలాబాద్ ఎస్టీ పార్లమెంట్ నియోజకవర్గానికి మిగతావి 2లో




## కెసిఆర్, కెటిఆర్‌కు తెలియకుండా ఫోన్ ట్యాపింగ్ జరగదు: మహేశ్‌కుమార్ గౌడ్

**హైదరాబాద్,29 (పిసిడబ్ల్యూ న్యూస్):**రాష్ట్రాన్ని కుదిపేస్తున్న ఫోన్ ట్యాపింగ్ అంశంపై టిపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌పై విరుచుకుపడ్డారు. వీరిద్దరికి తెలియకుండా మిగతావి 2లో

## ఒడిశా పూరీ జగన్నాథ రథయాత్రలో తొక్కిసలాట

### - ముగ్గురు మృతి



**ఒడిశా జూన్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** పూరి జగన్నాథ రథయాత్రలో విషాదం చోటు చేసుకుంది. తొక్కిసలాట జరిగి ముగ్గురు భక్తులు మృతి చెందారు. ఆదివారం (జూన్ 29) తెల్లవారు జామున 4:30 గంటల సమయంలో మూడు రథాలు గుండిచా ఆలయం దగ్గరకు చేరుకున్నాయి. ఈ సమయంలో రథాలపై ఉన్న దేవతల దర్శనం భక్తులు పోటెత్తారు. మిగతావి 2లో

## పసుపు బోర్డుపై హై డ్రామా..

☛అమిత్ షా వ్యాఖ్యలపై.. కేటీఆర్ కౌంటర్☛బీజేపీ - కాంగ్రెస్ కుమ్మకు రాజకీయాలు☛బీఆర్ఎస్‌ను ఒంటరిగా ఎదుర్కోలేక కుట్రలు☛ఆరోపణలే కాదు.. విచారణ జరిపించండి



**హైదరాబాద్,జూన్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** నిజామాబాద్‌లో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలకు ఏటీఎంగా మారిందని చెప్పే అమిత్ షా, ఆ ఆరోపణలపై విచారణకు ఎందుకు ఆదేశించటం లేదని ప్రశ్నించారు.సీబీఐ, ఈడీ విచారణకు ఏం అడ్డు వస్తోంది.. "దేశ అత్యున్నత దర్యాప్తు సంస్థలైన సీబీఐ, ఈడీ ఉన్నాయి కదా? అవినీతిపై విచారణ జరిపించడానికి ఏం అడ్డొస్తుంది? ఢిల్లీలో కాంగ్రెస్‌తో బీజేపీకి కుస్తీ, తెలంగాణలో మాత్రం దోస్తీ. ఇదే కమ్మక్కు రాజకీయాలతో రేవంత్ వెనకేసుకొస్తున్నారనే ఆరోపణలకు సమాధానం ఉందా?" అంటూ కేటీఆర్ విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్‌ను ఒంటరిగా మిగతావి 2లో

## వివాహ హామీలపై హైకోర్టు సంచలన తీర్పు !



**హైదరాబాద్,జూన్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ హైకోర్టు వివాహ హామీలపై ఒక సంచలనాత్మక తీర్పు ఇచ్చింది. పెళ్లి చేసుకుంటానని మాట ఇచ్చి, తరువాత ఆ హామీని నెరవేర్చకపోవడాన్ని నేరంగా పరిగణించలేమని కోర్టు స్పష్టం చేసింది. పెళ్లి చేసుకుంటానని హామీ ఇవ్వడం, ఆ తరువాత ఆ హామీని నెరవేర్చక పోవడం మోసం కావచ్చు కానీ అది నేరంగా పరిగణించదగిన మోసం (క్రిమినల్ చెటింగ్) కిందకు రాదు అని హైకోర్టు తెలిపింది. హైదరాబాద్‌కు చెందిన కర్మన్‌ఘాట్ నివాసి రాజాపురం జీవన్ రెడ్డిపై (కరకల్ల పద్మినీరెడ్డి అనే మహిళ ఫిర్యాదు చేయగా) 2019లో మోసం కేసు నమోదైంది. జీవన్ రెడ్డి తన తల్లిదండ్రుల అనుమతితో ఆమెను వివాహం చేసుకుంటానని హామీ ఇచ్చి, ఆ తర్వాత మాట తప్పాడనే ఆరోపణపై కేసు నమోదైంది. మిగతావి 2లో



## ఏపీలో విద్యా వ్యవస్థపై మాజీ సీఎం వైఎస్ జగన్ ఫైర్

**విజయవాడ జూన్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఏపీలో విద్యా వ్యవస్థపై మాజీ సీఎం వైఎస్ జగన్ ఫైర్ అయ్యారు.. రాష్ట్రంలో విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందనడానికి మిగతావి 2లో

## వాళ్లు ఢిల్లీలో దోస్తీ... గల్లీలో కుస్తీ: పొన్నం






## నీట మునిగిన పాఠశాల .. 162 మంది విద్యార్థులు..?

## ఎంఐఎస్ఏ కింద ఎవరినైనా అరెస్ట్ చేయవచ్చు..!

(మొదటి పేజీ తరువాయి)

గురించి మాట్లాడారు. ఆ యుగం ఎలా ఉండేదో మీరు ఊహించలేరని ప్రధాని అన్నారు.అత్యవసర పరిస్థితి విధించిన వారు మన రాజ్యాంగాన్ని హత్య చేయడమే కాకుండా న్యాయవ్యవస్థను కూడా తమ బానిసగా ఉంచుకోవాలని అనుకున్నారని ఆరోపించారు. అత్యవసర పరిస్థితి సమయంలో ప్రజలు చాలా బాధలు పడాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ఇందిరా గాంధీ ప్రభుత్వం విధించిన అత్యవసర పరిస్థితిని ప్రస్తావిస్తూ, ఇది ఎప్పటికీ మరచిపోలేని చీకటి సత్యమని ప్రధాని మోదీ అన్నారు. ఆ సమయంలో దేశ తొలి కాంగ్రెసేతర ప్రధాన మంత్రి మొరార్జీ దేశాయ్ చేసిన ప్రసంగం క్లిప్పు ఆయన పంచుకున్నారు.**ఎంఐఎస్ఏ కింద ఎవరినైనా అరెస్టు చేయవచ్చు...** అత్యవసర పరిస్థితి కాలంలో ఎవరినైనా ఎంఐఎస్ఏ కింద అరెస్టు చేయవచ్చని ప్రధాని మోదీ అన్నారు. దీని కింద లక్షలాది మందిని అరెస్టు చేశారని, వారు అనేక రకాల హింసలను భరించాల్సి వచ్చిందని ఆయన అన్నారు. దీనికి ఉదాహరణగా రాజకీయ నాయకుడు జార్జ్ ఫెర్నాండెజ్ను కూడా ప్రభుత్వం అరెస్టు చేసి గొలుసులతో బంధించిందని గుర్తు చేశారు. ఆయనకు అనేక రకాల కఠినమైన హింసలు విధించారని తెలిపారు. ఇదంతా జరిగిన తర్వాత కూడా భారత ప్రజలు వాటికి తలవంచలేదని, ప్రజాస్వామ్యం విషయంలో రాజీపడలేదని ప్రధాని మోదీ అన్నారు. అత్యవసర పరిస్థితి విధించిన వారు ఓడిపోయారని, ప్రజలు గెలిచారని తెలిపారు.ఎంఐఎస్ఏ పూర్తి రూపం అంతర్గత భద్రతా నిర్వహణ చట్టం. ఈ చట్టాన్ని 1971లో అత్యవసర పరిస్థితి సమయంలో పార్లమెంటు ఆమోదించింది. ఈ చట్టం ప్రకారం, ప్రభుత్వానికి నోటీసు లేకుండా ఏ వ్యక్తినైనా అరెస్టు చేసే హక్కు ఉంది. అత్యవసర పరిస్థితి సమయంలో ఈ చట్టం విస్తృతంగా ఉపయోగించబడింది.

## పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించిన అమిత్ షా

(మొదటి పేజీ తరువాయి)

అలానే కంఠేశ్వర్ కూడలిలో ఏర్పాటు చేసిన మాజీ మంత్రి డి. శ్రీనివాస్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు.అనంతరం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో జరిగే రైతు సభలో పాల్గొని అమిత్ షా పాల్గొన్నారు.కాగా, జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటుతో ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల పసుపు రైతుల ఏళ్ల నాటి కల నేడు ఫలించింది. పసుపు మద్దతు ధర రూ.15 వేలు చెల్లించాలని, జాతీయ బోర్డు ఏర్పాటు చేయాలని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పసుపు రైతులు ఎన్నో పోరాటాలు చేశారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో ఏకంగా 176 మంది రైతులు నామినేషన్లు దాఖలు చేసి నిరసన వ్యక్తం చేయడం దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్ అయింది. ఆ సమయంలో పసుపు బోర్డు ఏర్పాటుకు హామీ ఇచ్చిన కేంద్రం తాజాగా దాన్ని నెరవేర్చింది.

## పార్లమెంట్ నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జుల నియామకం..

(మొదటి పేజీ తరువాయి)

కే.రఘువీర్ రెడ్డి ఇన్‌చార్జ్‌గా నియమితుడయ్యారు.**ఇతర నియామకాల్లో:** కరీంనగర్ – నాయిని రాజేందర్ రెడ్డి (ఎమ్మెల్యే), జహీరాబాద్ – బండి రమేష్, పెద్దపల్లి – గాలి అనిల్ కుమార్, నిజామాబాద్ – బల్మూరి వెంకట్ (ఎమ్మెల్సీ), మెదక్ – ఆలం ఖాన్, మల్కాజ్‌గిరి – భసవరాజు సారయ్య (ఎమ్మెల్సీ), భోనగిరి – కోమటిరెడ్డి వినయ్ రెడ్డి, వరంగల్ – చిట్ల సత్యనారాయణ, మహబూబ్‌బాద్ – పొట్ల నాగేశ్వర్ రావు, ఖమ్మం – శ్రావణ్ కుమార్ రెడ్డి, చేవెళ్ల – బొంతు రామ్మోహన్, మహబూబ్‌నగర్ – ఎం. వేణు గౌడ్, సికింద్రాబాద్ – హనుమండ్ల జాన్సీరెడ్డి, హైదరాబాద్ – చిన్నపాటల సంగమేశ్వర్, నాగర్ కర్నూల్ – కొండేటి మల్లయ్య, నల్గొండ – నమిడ్ల శ్రీనివాస్ ఈ నియామకాల ద్వారా, కాంగ్రెస్ పార్టీ క్షేత్ర స్థాయి కార్యకలాపాలను పునర్వ్యవస్థీకరించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడంలో కొత్తగా నియమితులైన ఈ నాయకులు కీలక పాత్ర పోషించనున్నారు.

## కెసిఆర్, కెటిఆర్‌కు తెలియకుండా ఫోన్ ట్యాపింగ్ జరగదు: మహేశ్‌కుమార్ గౌడ్

(మొదటి పేజీ తరువాయి)

ఫోన్ ట్యాపింగ్ జరిగే అవకాశమే లేదని ఆయన అన్నారు. ఓ మీడియా ఛానెల్‌పై బిఆర్‌ఎస్ శ్రేణులు చేసిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. సినీతారల ఫోన్లు ట్యాపింగ్ చేయడం ద్వారా వాళ్ల కుటుంబాల్లో చిచ్చు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సినీ తారలు, జడ్జిలు, మహిళ నేతల ఫోన్లు ట్యాపింగ్ జరిగాయని ఆరోపించారు. వాళ్ల టార్గెట్ రాజకీయ నేతలు అయితే.. వాళ్ల ఇంట్లో ఉన్న మహిళల ఫోన్లు ఎందుకు ట్యాప్ చేశఆరని ప్రశ్నించారు. ఈ విషయంలో ఏదైనా అభ్యంతరం ఉంటే న్యాయపరంగా ముందుకు వెళ్లాలని సూచించారు.




## ఏపీలో సపరిపాలన..

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో రాష్ట్రం ధ్వంసమైందని, కేంద్ర ప్రభుత్వ పథకాలను పక్కదారి పట్టించారని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో వ్యవస్థలను గాడిలో పెడుతూ, టీడీపీ, జనసేన, బీజేపీ సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజక వర్గ ఇన్‌ఛార్జ్‌లకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. **జులై 2 నుంచి ఇంటింటికి వెళ్లాం..** ప్రజలు ఇచ్చిన 94 శాతం స్ట్రైక్ రేట్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని, ప్రజలను సం తృప్తి పరుస్తూ భవిష్యత్తుపై భరోసా కల్పించాల్సిన బాధ్యత నాయకులపై ఎక్కువగా ఉంటుందన్నారు. ఎన్నికల్లో విజయం కోసం నిర్మొహమాటంగా నిర్ణయాలు తీసుకున్నామని, సుపరిపాలనకు సరికొత్త నిర్వచనం ఇచ్చిన పార్టీ తెలుగుదేశం అని కొనియాడారు. చేసిన మంచిని ప్రజలకు అర్థమయ్యేలా చెప్పుకోలేకపోవటం మనకున్న లోపమని, 2014..–19 మధ్య అభివృద్ధి పరుగులు పెట్టిందని చెప్పుకోవటంలో విఫలమయ్యామన్నారు. ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమం ప్రజలకు చెప్పేందుకే జులై 2 నుంచి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించాలన్నారు. గత ప్రభుత్వంలో నిర్వీర్యమైన దాదాపు 75 పథకాలు పునరుద్ధరించామన్నారు. విధ్వంసం నుంచి వికాసం దిశగా చేపట్టిన ప్రయాణంలో సమస్యలకు భయపడట్లేదని వివరించారు. ఏడాదిలో తొలి అడుగు మాత్రమే వేశామని, ఇంకా చేయాల్సింది చాలా ఉందని సీఎం చంద్రబాబు నేతలకు వివరించారు. . పింఛన్ల పెంపు, పంటలకు గిట్టుబాటు ధర, అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్లు మంజూరు, వాట్సప్ గవర్నెన్స్‌తో సుమారు 500 సేవలు ఆన్‌లైన్‌లో అందిస్తున్న తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నేతలకు సూచించారు. కేంద్రంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏపీకి సహకరిస్తోందని చంద్రబాబు చెప్పారు. పోలవరం ప్రాజెక్టుతో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రాజెక్టులకు నిధులు కేటాయించింది. స్టీల్‌ప్లాంట్‌కి రూ.11,400 కోట్లు మంజూరు చేసిందని చంద్రబాబు చెప్పారు. **పని తీరు మార్చుకోండి** తాను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి పరిస్థితి, నేతల పనితీరుపై సమాచారం తెప్పించుకుంటున్నానని, అనేక మార్గాల్లో సర్వేలు చేయిస్తున్నానని సీఎం చంద్రబాబు తెలిపారు. అన్ని సర్వేలను విశ్లేషించి.. వాస్తవాలను బేరీజు వేస్తున్నానన్నారు. ఎమ్మెల్యేలతో శనివారం నుంచి ముఖాముఖి సమావేశాలు నిర్వహిస్తున్నాని, రోజుకు నలుగురు ఎమ్మెల్యేలతో మాట్లాడుతున్నానని పేర్కొన్నారు. తాను చెప్పాల్సింది ఎమ్మెల్యేలకు చెబుతున్నానని, ఎమ్మెల్యేల పనితీరు మారాలని తేల్చి చెప్పారు. పనితీరు మార్చుకుంటే బాగుంటుందని లేకపోతే ఇక అంతే సంగతులని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.**కొందరు ఎంతో పని చేస్తారు..** కానీ..ఎంత పని చేశామనే అంశంతోపాటు.. ఎలా చేస్తున్నామనేది కూడా కీలకమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కొందరు ఎంతో పని చేస్తారు.. కానీ మంచి పేరు రాదని.. ఇంకొందరు పెద్దగా పని చేయకున్నా.. ప్రజల్లో మంచి పేరు ఉంటుందని అన్నారు. ఇప్పుడు గెలిచిన వాళ్లు.. మళ్లీ మళ్లీ గెలవాలని, ఆ దిశగా ఆలోచన చేస్తున్నానని చెప్పారు. పార్టీలోని ప్రతి ఒక్కరూ అదే తరహాలో ఆలోచన చేయాలని చంద్రబాబు సూచించారు. వారసత్వం ఉంది, వారసులకు హ్యాండ్ హోల్డింగ్ ఇస్తాం, కానీ దాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత వాళ్ల మీదే ఉంటుందన్నారు. ఏమైనా లోటు పాట్లు ఉంటే సరిదిద్దుకుందామని, మన ప్రవర్తనలో ఏమైనా తప్పులుంటే సరి చేసుకుందామన్నారు. ప్రజలు, కార్యకర్తలకు నచ్చని విషయాలను మార్చుకోవడానికి సిద్ధంగా ఉన్నామని, ప్రజా విశ్వాసాన్ని పెంచుకోవడమే లక్ష్యంగా పని చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## పసుపు బోర్డుపై హై డ్రామా..

(మొదటి పేజీ తరువాయి)

ఎదుర్కోలేక, రేవంత్ రెడ్డిని బీజేపీ పావుగా వాడుకుంటున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు.**ఆర్ఆర్ టాక్స్ ఆరోపణలు ఏమయ్యాయి..**మునుపటి ప్రసంగాలను గుర్తు చేస్తూ, "దేశ ప్రధాని మోదీ గతంలో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి కలిసి 'ఆర్.ఆర్. టాక్స్' పేరిట ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని స్వయంగా ఆరోపించారు. కానీ దర్యాప్తుకు మాత్రం ఇప్పటివరకు ఆదేశించలేదు. ఎందుకు?" అని సూటిగా ప్రశ్నించారు. అదే సమయంలో ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా తెలంగాణకు వచ్చి సీఎం రేవంత్ రెడ్డిపై అవినీతి ఆరోపణలు చేయడమే కాకుండా, కేంద్ర ప్రభుత్వంగా చర్యలు తీసుకోవడంలో విఫలమవడం పై విరుచుకుపడ్డారు. "పట్టపగలే ప్రజల సొమ్మును లూటీ చేస్తూ ఢిల్లీకి మూటలు పంపుతున్నట్టు మీరు చెబుతున్నారంటే, ఆ అక్రమాలను అడ్డుకునే బాధ్యత కేంద్రానికి లేదు అనుకోవాలా? మాటలకే పరిమితం కాక, చర్యలెందుకు ఉండవు?" అని ప్రశ్నల వర్షం కురిపించారు.**కాళేశ్వరంపై బురదజల్లడం దురదృష్టకరం** కాళేశ్వరం నిర్మాణంపై బురద జల్లడం దురదృష్టకరమని, అదే ప్రాజెక్టు వల్లే తెలంగాణ పంజాబ్‌ను అధిగమించి ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే నంబర్ వన్‌గా నిలిచిందని కేటీఆర్ గుర్తు చేశారు. "ఇది రైతుల కృషి, నీటి పరిపాలన విజయానికి నిదర్శనం. దీనిపై విమర్శలు చేసేవాళ్లు రైతులను అవమానించడమే" అని వ్యాఖ్యానించారు. తెలంగాణ నుండి ఎనిమిది మంది ఎంపీలు, ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించకపోవడం దారుణమని కేటీఆర్ ఆరోపించారు. ఐఐటీ, ఐఐఎం, మెడికల్ కాలేజీ వంటి విద్యా సంస్థలు మంజూరు చేయకుండా అన్యాయంగా ప్రవర్తిస్తున్న కేంద్రాన్ని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. **పసుపు బోర్డుపై హై డ్రామా..** పసుపు బోర్డు విషయంలో కేంద్రం తీరుపైనా ఆయన మండిపడ్డారు. "ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ లో పసుపు బోర్డుకు నయా పైసా కేటాయించకుండా.. పేరుకు పసుపు బోర్డు పెట్టి రిబ్బన్ కట్ చేస్తే ప్రయోజనమేంటి ? కనీసం సొంత భవనం కూడా కట్టకుండా.. సీఎంగా ఉన్నప్పుడు కేసీఆర్ గారు నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పసుపు బోర్డు ఆఫీసును ప్రారంభించడం సమంజసమేనా ?" అని ప్రశ్నించారు.అసలు ఒక్క పసుపు బోర్డును ఇన్నిసార్లు ప్రారంభించడం సబబేనా?.. ఈ జనవరి 14న నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు హోటల్ లో ఢిల్లీ నుంచి కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ వర్చువల్ గా పసుపు బోర్డును ప్రారంభించేశారు. మరోసారి మీరు ఇవాళ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించడం వల్ల ప్రయోజనమేంటి ?**బనకచర్ల పేరుతో గోదావరి హక్కులపై దాడి..** ఏపీలో బనకచర్ల ప్రాజెక్టు నదుల అనుసంధానం పేరుతో చేపట్టి, గోదావరిపై తెలంగాణ హక్కులను కాలరాయడం తగదన్నారు. విభజన చట్టం ప్రకారం బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని, హైదరాబాద్ ఐటీఐఆర్ ప్రాజెక్టును రద్దు చేయడాన్ని తెలంగాణ ప్రజలపై ద్రోహంగా అభివర్ణించారు.**కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ.. ఉపాధికి పెను ముప్పు...** కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణంలో ప్రైవేటీకరణకు దారితీసే ప్రయత్నాలను విరమించాలని డిమాండ్ చేస్తూ, తెలంగాణ యువతకు భరోసా ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు. "ప్రాజెక్ట్ పెడుతున్నాం అని చెప్పి, నిర్వహణ బాధ్యతలు ప్రైవేటుకు అప్పగించాలంటే, అది ఉపాధికి భరోసా కాదు.. మోసం," అని విమర్శించారు."కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచే బీజేపీ తెలంగాణ వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని ఇది నాలుగు కోట్ల ప్రజలకు తెలుసు. అటువంటి పార్టీ ఈ రాష్ట్రంలో ఎప్పటికీ అధికారంలోకి రావడం లేదు.. రాలేదు కూడా," అంటూ కేటీఆర్ ఆగ్రహం వెల్లగక్కారు.

## వివాహ హామీలపై హైకోర్టు సంచలన తీర్పు !

(మొదటి పేజీ తరువాయి)

**హైకోర్టు తుది తీర్పు:**అయితే, ఈ కేసును విచారించిన జస్టిస్ ఎన్. తుకారాంజీ, పెళ్లి చేసుకుంటానని హామీ ఇవ్వడం, ఆ తరువాత ఆ హామీని నెరవేర్చకపోవడం మోసం కావచ్చు కానీ అది నేరంగా పరిగణించదగిన మోసం (క్రిమినల్ చెటింగ్) కిందకు రాదు అని తెలిపింది. ఆ హామీ ఇచ్చే సమయంలోనే ఆ వ్యక్తికి మోసం చేయాలనే ఉద్దేశం ఉన్నట్టు స్పష్టమైన ఆధారాలు ఉన్నట్లైతే మాత్రమే – క్రిమినల్ కేసు కొనసాగించవచ్చని పేర్కొంది. ఈ కేసులో అలాంటి ఆధారాలు లేనందున, ఫిర్యాదు మోసం కేసుగా పరిగణించదగదని తీర్పు ఇచ్చి కేసును కొట్టివేసింది.


## ఏపీలో విద్యా వ్యవస్థపై మాజీ సీఎం వైఎస్ జగన్ ఫైర్

(మొదటి పేజీ తరువాయి)

ఏపీఈసెట్ అడ్మిషన్లే పెద్ద ఉదాహరణ అని విమర్శించారు. ఈసెట్ రిజల్ట్స్ వచ్చి దాదాపు 45 రోజులు అవుతున్నా ఇప్పటికీ కౌన్సిలింగ్ ప్రారంభం కాలేదన్నారు. మరోవైపు రేపటి నుంచి ఇంజినీరింగ్ విద్యార్థులకు క్లాసులు ప్రారంభం అవుతున్నాయని.. ఇంజినీరింగ్ రెండో ఏడాదిలో అడ్మిషన్ల కోసం 34వేల మంది పాలిటెక్నిక్ విద్యార్థులు ఈసెట్ పరీక్షలు రాస్తే అందులో 31,922 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. మే 15న ఫలితాలు వెలువడినా, ఇప్పటికీ కౌన్సెలింగ్ ప్రక్రియపై షెడ్యూల్ విడుదలచేయలేదని.. అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కాకపోవడం, విద్యావ్యవస్థలో నెలకొన్న దారుణ పరిస్థితులకు మరో నిదర్శనమన్నారు. అమాత్యా మేలుకో.. పప్పూ నిద్ర వదులు అని ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు.

## పూర్ణచందర్‌నాయక్ నాతో అసభ్యంగా ప్రవర్తించేవాడు

● స్వేచ్ఛ కూతురు సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్ జూన్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రముఖ టీవీ యాంకర్, జర్నలిస్టు స్వేచ్ఛ ఆత్మహత్య కథనం అందరినీ కలచివేసింది. చలాకీగా, ధైర్యంగా కనిపించే ఆమె ఇలా అనూహ్యంగా జీవితాన్ని ముగించుకుంటారని ఎవ్వరూ ఊహించలేకపోయారు. అయితే ఈ విషాద ఘటన వెనుక గల అసలు కారణాలపై ఇప్పుడు ఆమె కుటుంబసభ్యులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో స్వేచ్ఛ కుమార్తె అరణ్య, ఆమె తండ్రి శంకర్ మీడియాతో మాట్లాడారు. అరణ్య ఎన్టీవీతో చెప్పిన వివరాల ప్రకారం.. పూర్ణచందర్ నాయక్ గత మూడేళ్లుగా తమ తల్లి స్వేచ్ఛను వెంటాడుతూ, పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడని ఆరోపించింది. తనపై కూడా అతడి ప్రవర్తన అసభ్యంగా ఉండేదని, కష్టమైన రీతిలో శారీరకంగా హద్దులు దాటి ప్రవర్తించేవాడని చెప్పింది. పూర్ణచందర్ నాయక్ ఎప్పుడూ ఆమెను తల్లి దగ్గరకు వెళ్లనివ్వకుండా అడ్డుపడేవాడని, తమ తల్లి మానసికంగా బాగా కుంగిపోయిందని తెలిపింది.ఇటీవల పూర్ణచందర్ ఇంట్లో జరిగిన ఓ ఫంక్షన్‌కు స్వేచ్ఛను ఆహ్వానించకపోవడంపై తీవ్ర మనస్తాపానికి గురయ్యారంటూ వివరించింది. ఆ ఘటన తర్వాత ఇద్దరి మధ్య గొడవలు తారాస్థాయికి చేరాయని, తల్లి ఈ సంబంధాన్ని ఇకపై కొనసాగించనని స్పష్టంగా చెప్పినట్లు అరణ్య వెల్లడించింది. తల్లికి ఆత్మహత్యకు బాధ, వేదన కలిగించిన వ్యక్తిగా పూర్ణచందర్ నాయక్‌ను ఆరోపిస్తూ ఆమె కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది తండ్రి శంకర్ కూడా ఈ వ్యవహారంపై తీవ్రంగా స్పందించారు. తన కుమార్తె స్వేచ్ఛ మానసికంగా తీవ్ర వేదనకు గురై, చివరకు జీవితాన్ని ముగించుకుందని చెప్పారు. గతంలో స్వేచ్ఛను పూర్ణచందర్ తాను పెళ్లి చేసుకుంటానని భరోసా ఇచ్చి, తర్వాత మోసం చేశాడని పేర్కొన్నారు. అదే రోజున ఆమె పూర్ణచందర్‌తో ఇక సంబంధం కొనసాగించలేనని తేల్చిచెప్పిందని వివరించారు.ఇక పూర్ణచందర్ గతంలోనూ ఎన్నో మహిళలను మోసగించాడని, తమ వద్ద కొన్ని ఆధారాలున్నాయని ఆయన తెలిపారు. తన మనవరాలిపై కూడా అసభ్యంగా ప్రవర్తించినట్లు ఆరోపించారు. ఈ ఘటనపై పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని, పూర్ణచందర్ నాయక్‌ను కఠినంగా శిక్షించాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్తులో మరే యువతి జీవితాన్ని అతడు నాశనం చేయకుండా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఒడిశా పూరీ జగన్నాథ రథయాత్రలో తొక్కిసలాట

(మొదటి పేజీ తరువాయి)

ఈ క్రమంలోనే తొక్కిసలాట జరిగింది. అ తొక్కిసలాటలో ఇద్దరు మహిళలు సహా ముగ్గురు మృత్యువాత పడ్డారు. పూరి జగన్నథ రథయాత్రలో తొక్కిసలాట జరిగి ముగ్గురు మరణించడం పట్ల ఒడిశా మంత్రి పృధ్వీరాజ్ హరిచందన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించారు. పూరీలో ఏటా జరిగే జగన్నాథ రథయాత్రకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్ర దేవిలను రథాలలో ఊరేగిస్తూ గుండిచా ఆలయానికి తీసుకెళ్లే ఈ ఉత్సవం ఆధ్యాత్మికంగా అత్యంత ప్రాధాన్యత గల ఉత్సవంగా భావిస్తారు. అందుకే పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారు. కాగా ఈ తొక్కిసలాటలో గాయపడిన వారిని ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## వాళ్లు ఢిల్లీలో దోస్తీ... గల్లీలో కుస్తీ: పొన్నం



**హైదరాబాద్, 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ అప్పుల పాలు చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. సొంత రాష్ట్రానికి నష్టం కలిగేలా బిఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఆదివారం పొన్నం మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రయోజనాల కోసం కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఇలానే చేస్తే బిఆర్ఎస్ ను ప్రజలు కనుమరుగు చేయడం ఖాయమని హెచ్చరించారు. బిఆర్ఎస్, బిజెపిలు ఢిల్లీలో దోస్తీ చేస్తూ గల్లీలో కుస్తీలు పడుతున్నాయని పొన్నం చురకలంటించారు. ప్రభుత్వ ఉద్యోగులను బిఆర్ఎస్ నాయకులు రెచ్చగొట్టడం సరికాదని విమర్శించారు. గతంలో ఉద్యోగుల కోసం బిఆర్ఎస్ ఏమీ చేయలేదన్నారు.మినిస్టర్ క్వార్టర్స్ లో గోపాల మిత్రలతో కలిసి పొన్నం ప్రభాకకర్, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని పొన్న ప్రభాకర్ కలిశారు. గోపాల మిత్రల సమస్యలను మంత్రి వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకుపోవడం జరిగింది. రాష్ట్రంలో పశు పోషణ పశు సంపదకు గోపాల మిత్రలు కృషి చేస్తున్నారని వాకిటికి పొన్నం వివరించారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి గోపాల మిత్రలు సమస్యలు పరిష్కారం చేస్తామన్న వాకిటి హామీ ఇవ్వడం జరిగింది.

## నీట మునిగిన పాఠశాల .. 162 మంది విద్యార్థులు..?




**హైదరాబాద్ జూన్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారీ వర్షపాతం కారణంగా ప్రయివేట్ పాఠశాలలో చిక్కుకున్న సుమారు 162మంది విద్యార్థులను పోలీసులు రక్షించినట్లు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. జార?ండ్‌లోని తూర్పు సింగ్‌భూమ్ జిల్లాలో ఆదివారం ఈ ఘటన జరిగింది. శనివారం భారీవర్షం కారణంగా లవ్‌కుష్ రెసిడెన్షియల్ పాఠశాల భవనం నీట మునిగింది. 162 మంది విద్యార్థులు పాఠశాలలో చిక్కుకుపోయారని, వారంతా రాత్రంతా భవనంలోనే ఉండిపోయారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు భవనం పైకప్పుపైకి చేరి సహాయం కోసం అర్థించారు. ఆదివారం తెల్లవారుజామున 5.30 గంటలకు సమాచారం అందగానే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. గ్రామస్తుల సహాయంతో విద్యార్థులను ఒక్కొక్కరిగా రక్షించామని పోలీస్ సూపరింటెండెంట్ (గ్రామీణ) రిషభాగార్గ్ తెలిపారు. విద్యార్థులను వారి ప్రాంతాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. తదుపరి నోటీసు వచ్చే వరకు పాఠశాల మూసివేయనున్నామని అన్నారు.

# మహా న్యూస్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా...

**• న్యూస్ ఛానల్ ఆఫీసులపై దాడి పత్రికా స్వేచ్ఛను హరించడమే • ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవబడే మీడియాకు మీరు ఇచ్చే విలువ ఇదేనా? • ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి మీడియానే కదా • విలేకరుల సమావేశంలో మాదిగ జర్నలిస్ట్ ఫోరం నడికూడ మండల అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ చుక్క సతీష్**

**నడికూడ, జూన్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజలకు–ప్రభుత్వాలకు–ప్రతిపక్షాలకు మధ్య వారధిగా ఉంటూ, నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పనిచేసే మీడియా కార్యాలయాలపై అమానుషంగా దాడి చేయడం పత్రికా స్వేచ్ఛను హరించడమేనని, మహా న్యూస్ కార్యాలయంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు సీనియర్ జర్నలిస్టు చుక్క సతీష్ తెలిపారు. మహా న్యూస్ కార్యాలయ పై జరిగిన దాడి సందర్భంగా ఆయన నడికూడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కష్టనష్టాలకోర్చి, వ్యయ ప్రయాసల కోర్చి, నిరంతరం ప్రజా సమస్యలను ప్రభుత్వాలకు తెలియజేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలిసేలా చేస్తూ, ప్రజా సంక్షేమాలను గాలికి వదిలి దుష్ట రాజకీయాలు చేసే రాజకీయ నాయకుల బండారాలు బయట పెడుతూ, తమ జీవితం గురించి ఆలోచించకుండా ఎదుటివారి జీవితాలు బాగుండాలనే తపనతో 24 గంటలు పనిచేసే మీడియాపై గుండాల్లాగా దాడి చేయడం చాలా హేయమైన పిరికిపంద చర్య అని ఆయన అభివర్ణించారు.



మీడియాపై దాడి చేయడం చాలా హేయమైన చర్య అంటూ, ఇలాంటి చర్యలు పత్రికా స్వేచ్ఛను హరించడమే, ఇలాంటి రాజ్యాంగ విరుద్ధమైన పనులు చేసే వారిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని, లేదంటే పర్యవసానాలు చాలా తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. మహా న్యూస్ పై దాడి చేసిన వారు ఎంతటి వారైనా సరే ప్రభుత్వం వారిని వదల వద్దని, వారిని పట్టుకుని కఠినంగా శిక్షించాల్సిందేనని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. మీడియాపై గౌరవం ఉన్నవారు, ప్రజాస్వామ్యవాదులు, ప్రభుత్వ పెద్దలు తక్షణమే స్పందించి, పోలీస్ అధికారులు కూడా తక్షణమే స్పందించి దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు.

# ప్రభుత్వం పెన్షనర్లకు పెన్షనరీ బెనిఫిట్స్‌ను వెంటనే అమలు చేయాలి

**• 2025-2028 యూనిట్ కు ఏకగ్రీవ ఎన్నిక**

**• స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్**

**హనుమకొండ, జూన్ 29(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న, వెంటనే రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను వారి వారి ఖాతాలలో వెంటనే జమ చేయాలని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్ అన్నారు. ఆదివారంస్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ మట్వాడ యూనిట్ సర్వసభ్య సమావేశం కె కృష్ణ కుమార్ అధ్యక్షతన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వరంగల్ లో జరిగినది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్ మార్చి 2024 నుండి రిటైర్ అయిన పెన్షనర్లకు నేటి వరకు పెన్షనరీ బెనిఫిట్స్ జమ చేయక పోవడం వలన తీవ్ర ఆందోళనకు గురై హఠాత్ మరణాలు సంభవించడం జరుగుతున్నదని, దీనికి ఇటీవల నెల్లికుదురు మండలంలో హఠాత్ మరణం తో అశువులు బాసిన సోమిరెడ్డి మరణమే నిదర్శనమని పేర్కొన్నారు. కావున వెంటనే పెన్షనర్





బెనిఫిట్స్ అందరికీ విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెన్షనర్ ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో 2025 – 2028 సం నకు గాను యూనిట్ ఎన్నికలను ఎన్నికల అధికారి తుమ్మ వీరయ్య, పరిశీలకులు గునిగంటి సాంబయ్య నిర్వహించగా దిగువ పేర్కొన్న వారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా కె కృష్ణ కుమార్, ప్రధాన కార్యదర్శి పులి ప్రభాకర్, ఉపాధ్యక్షులు1 బి వెంకట నారాయణ 2 జి దశరథం **ఆర్థిక కార్యదర్శి: యస్ కుమార స్వామి జాయింట్ కార్యదర్శులు** 1 టి శ్రీనివాస్,2 ఎ మొండయ్య,3



జి సారయ్య సలహాదారు: బొమ్మ రఘుపతి ఏకగ్రీవంగా ఎన్నికైన యూనిట్ కమిటీ సభ్యులను రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్, వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు తుమ్మ వీరయ్య, అధ్యక్షులు కర్రు సుధీర్ బాబు,ప్రధాన కార్యదర్శి యన్ సదానందం, జిల్లా కమిటీ సభ్యులు కె కుమార స్వామి, ఆడేపు భిక్షపతి అభినందిస్తూ మాట్లాడారు. ఈ సమావేశంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ భైరి ప్రభాకర్ పాల్గొని నూతనంగా ఎన్నికైన కమిటీ నీ అభినందించగా, బ్లూ చిప్ వరంగల్ కు సంబంధించిన నూతన శాఖ వరంగల్ లో ఏర్పాటు చేస్తున్న సందర్భాన్ని తెలియజేస్తూ రఘుపతి, మొహమ్మద్ పాషా గారలు వివరిస్తూ, సంస్థ సేవలు వినియోగించు కోవాలని కోరడం జరిగింది.

# కోరుట్లలో బలమైన శక్తిగా అవతరించిన ఎంఐఎం..

**• రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపల్ పై ఆకుపచ్చ జెండా ఎగరాలి • ఎంఐఎంలో చేరిన 250మంది యువకులు..సీనియర్ సిటీజన్స్ • కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన ఎంఐఎం నగర అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్...**

**కోరుట్ల జూన్ 29(పిసిడబ్ల్యూ న్యూస్):** రాబోయే స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీని జగిత్యాల జిల్లా వ్యాప్తంగా, ముఖ్యంగా కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గంలో నిర్మాణ పరంగా, సంస్థాగతంగా కలిసికట్టుగా ఉండి రెట్టింపుగా బలోపేతం చేస్తే, కోరుట్ల మున్సిపల్ కౌన్సిల్ పై ఆకుపచ్చ జెండా ఎగరడం ఖాయమని ఉమ్మడి ఎంఐఎం పార్టీ జిల్లా ఇన్చార్జ్, కరీంనగర్ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. ఆదివారం ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలో ఎంఐఎంలో చేరికల కార్యక్రమానికి హాజరైన గులాం అహ్మద్ హుస్సేన్, ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఓఫంక్షన్ హాల్ లో ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ రఫీ ఆధ్వర్యంలో యువకులు, సీనియర్ సిటిజన్స్, ప్రజలు స్వచ్ఛందంగా ఎంఐఎం పార్టీలో చేరారు. వారందరికీ ఎంఐఎం పార్టీ గులాం అహ్మద్ హుస్సేన్ పార్టీలో చేరిన యువకులకు, పెద్దలకు ఎంఐఎం కండువా వేసి



సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికలే లక్ష్యంగా పార్టీని బలోపేతం చేయాలని కోరారు. స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం, ఏరాజకీయ పార్టీతో పొత్తు పెట్టుకోకుండా, ఎక్కువ స్థానాల్లో పోటీ చేయబోతుందని, కోరుట్లలో కనీసం 15స్థానాల్లో గెలిచి తాము సత్తా చాటుతామని సూత్రప్రాయంగా చెప్పారు. గడచిన రెండు అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు, ఓటములను నిర్ణయించే శక్తిగా ఎదిగిన ఎంఐఎం పార్టీ, రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు పనిచేస్తామన్నారు. ఎంఐఎంలో చేరిన వారు టికెట్ ఆశించి రావద్దని పార్టీని బలోపేతం చేయడంతో పాటు పేద ప్రజల సేవే లక్ష్యంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కృషి చేయాలని, పార్టీలో చేరినటువంటి నాయకులకు హితబోధ చేశారు. ఉమ్మడి జిల్లాలో మెట్ పల్లి, రామగుండం, పెద్దపల్లి, జగిత్యాల, గోదావరి ఖని, సిరిసిల్ల, హుజురాబాద్, కరీంనగర్ మున్సిపల్ కౌన్సిల్ ల పరిధిలో



తమ అధినేత ఆదేశాల మేరకు విస్తృతంగా ఎంఐఎంలో చేరికలు ఉంటాయన్నారు. ఎంఐఎం ముస్లింల పార్టీ కాదని, దళిత, అణగారిన, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడే పార్టీ అన్నారు. అన్ని వర్గాలను కలుపుకొని సామాజిక న్యాయమే లక్ష్యంగా రాబోయే ఎన్నికల్లో ప్రజల్లోకి వెళతామన్నారు. పార్లమెంట్ వేదికగా బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ దళిత, పీడితుల పక్షాన పోరాడే నాయకుడన్నారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ కు, కోరుట్ల ఎంఐఎం పట్టణ కమిటీ నాయకులు ఆత్మీయంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో.. కోరుట్ల ఎంఐఎం అధ్యక్షుడు అబ్దుల్ రఫీ, మాజీ కౌన్సిలర్ రేష్మ ఫర్జీన్, కార్యదర్శి వాజిద్, నాయకులు హాఫీజ్ ఖురేషీ, రహీం, అఖీల్ మెట్ పల్లి, ఇమ్రాన్ పెద్దపల్లి, రజియుద్దీన్ జగిత్యాల, సురేష్, కరీం, పార్టీలో చేరినవారు ఎస్ఎంసి మాజీ చైర్మన్లు చాంద్ పాషా, నాజీరా నిషాత్, మౌలాన సులేమాన్ ఖాస్మి తో పాటు 250మంది చేరారు. పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కాలనీల సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**• పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటేల్ గూడ బిహెచ్ఎల్ మెట్రో ఎంక్లేవ్ కాలనీలో నూతన కమ్యూనిటీ హాల్ ప్రారంభం • అతి త్వరలో కోటి రూపాయల సొంత నిధులతో గుడి, మసీదు, చర్చి నిర్మాణాల పూర్తి**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 29(పిసిడబ్ల్యూ న్యూస్):** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీల సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తూ ముందుకు వెళ్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ బీహెచ్ఈఎల్ మెట్రో ఎంక్లేవ్ కాలనీలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను ఆదివారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల క్రితం ఏర్పడిన బిహెచ్ఎల్ మెట్రో ఎంక్లేవ్ కాలనీతో పాటు సమీప కాలనీల ప్రజల కోసం ఏడు కోట్ల రూపాయల నిధులు వెచ్చించి మౌలిక వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. కాలనీలో గుడి, మసీదు, చర్చి నిర్మాణ ల కోసం 30 లక్షల రూపాయల సొంత నిధులు అందించడం జరిగిందని గుర్తు చేశారు. అతి త్వరలో మరో 70 లక్షల రూపాయలు కేటాయించి నిర్మాణాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 20 కాలనీలో ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా మంచినీరు అందిస్తున్నామని మిగిలిన కాలనీల ప్రజల కోసం త్వరలోనే పైపులై నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. నూతన కమ్యూనిటీ హాల్లో ఫ్లోరింగ్ నిర్మాణ పనులకు సొంత నిధులు అందిస్తానని హామీ ఇచ్చారు. .అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన అందిస్తూ ప్రతి ఒక్కరి ఆర్థిక అభ్యున్నతి లక్షంగా పనిచేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనులు చేసే సమయంలో ఆటంకాలు ఎదురు కావడం అత్యంత సహజమని వాటిని ఎదుర్కొంటూ ముందుకు వెళుతున్నామని తెలిపారు. భవిష్యత్తులోనూ కాలనీల అభివృద్ధికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు సత్యనారాయణ, జ్ఞానేశ్వర్, రాజు, కృష్ణ, శ్రీకాంత్, మల్లేష్, బీహెచ్ఈఎల్ యూనియన్ ప్రతినిధులు రెహమాన్, దామోదర రెడ్డి, మల్లేష్, మల్లికార్జున గౌడ్, తదితరులు పాల్గొన్నారు.





## జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా మూల కృష్ణారెడ్డి నియామకం...

**కరీంనగర్,జూన్29(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణంలోని తీగల గుట్టపల్లి ప్రాంతానికి చెందిన మూల కృష్ణ రెడ్డిని జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా నియమించడం జరిగింది. ఈ మేరకు నిన్న మానకొండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, పీసీసీ ప్రధాన కార్యదర్శి నమిండ్ల శ్రీనివాస్‌తో కలిసి మూలకృష్ణారెడ్డికి నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాం గ్రెస్ అందిస్తున్న సంక్షేమ పథకాలను చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించడంతోపాటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేస్తానని తన నియామకానికి సహకరించిన జిల్లా మంత్రి పొన్నంకి డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణకి మూల కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలియజేసినారు.

## అమ్మవారి దీవెనలతో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలి...

**- రేకుర్తిలో పోచమ్మ బోనం ఎత్తుకున్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి...**




**కరీంనగర్,జూన్29(పీసీడబ్ల్యూ న్యూస్):** రేకుర్తి లోని విజయపురి కాలనీలో ఆషాఢమాసం పోచమ్మ బోనాలలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొని బోనం ఎత్తుకున్నారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అమ్మ వారి దీవెనలతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ప్రతి సంవత్సరం కరీంనగర్ లో అత్యంత వైభవంగా బోనాల పండుగ ఉత్సవాలు ఘనంగా జరుగుతాయని ఈ ఉత్సవాల్లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని భక్తి శ్రద్ధలతో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అస్తపురం రమేష్,అస్తపురం తిరుమల,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి కలిసిన యువజన కాంగ్రెస్ కొండ యువసేన నాయకులు సీలివేరు అనిల్



**మహబూబాబాద్ జిల్లా కురవి జూన్29(పి.సి.డబ్ల్యూ న్యూస్)** మండల యువజన కాంగ్రెస్ కొండ యువసేన నాయకులు సీలివేరు అనిల్ ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ సభ్యులు రాం రెడ్డి గోపాల్ రెడ్డి వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## ద్విచక్ర వాహనంపై జారిపడి మహిళ మృతి



**చిట్యాల, జూన్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలానికి చెందిన చింతకింది రాజమని(57) ఈనెల 27న తమ వ్యక్తిగత పనుల నిమిత్తం రేగొండ మండలం కాకర్ల పల్లెకు వెళుతుండగా మార్గం మధ్యలోనే తిరుమలపూర్ లో ద్విచక్ర వాహనానికి.పంది అడ్డు రావడంతో ఆమె కింద పడిపోయింది. దీంతో ఆమె తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆమెను వెంటనే చిట్యాల సామాజిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స నిమిత్తం తీసుకొచ్చారు. ప్రాథమిక చికిత్స అనంతరం ఆమె పరిస్థితి విషమంగా ఉండటంతో హన్మకొండ సమీపంలోని ఎన్ఎస్ఆర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందింది. మృతురాలి భర్త రవీందర్ ఉన్నారు.కుమారుడు రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు

# సొంత నిధులతో సాయిరాం ఎంక్లేవ్ కమాన్ నిర్మాణం

### - ప్రారంభోత్సవంలో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 29(పిసిడబ్ల్యు న్యూస్):** అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సాయిరాం ఎంక్లేవ్ కమాన్ నిర్మాణాన్ని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ తన సొంత నిధులతో పూర్తి చేయించిన నేపథ్యంలో ఆదివారం జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై ముఖద్వారాన్ని ప్రారంభించి, కాలనీ వాసుల అభినందనలు అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని,నా వంతు కృషి చేయడం నా బాధ్యత. ఈ ముఖద్వారం మీ అందరికీ ఉపయోగకరంగా, కాలనీకి శోభను తెచ్చేలా ఉండాలి. అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ మీతో ఉంటాను, అని ఆయన అన్నారు.కాలనీ వాసులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు భారీగా పాల్గొన్నారు.

# మెట్రో ఎంక్లేవ్ కాలనీలో నూతనంగా నిర్మించిన కమిటీ హాల్ ప్రారంభోత్సవం

### - పాల్గొన్న పటాన్ చెరువు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 29(పిసిడబ్ల్యు న్యూస్):** పటాన్‌చెరు నియోజకవర్గంలోని పటేల్‌గూడ మెట్రో ఎంక్లేవ్ కాలనీలో నూతనంగా నిర్మించిన కమిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిటీ అభివృద్ధికి ఇలాంటి వసతులు ఎంతో అవసరం. ప్రజలు కలసిమెలసి ఉండేందుకు, కార్యక్రమాలు నిర్వహించేందుకు ఈ హాల్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ నివాసితులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ ఎంపి రఘునందన్ రావును పరామర్శించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 29(పిసిడబ్ల్యు న్యూస్):** ఇటీవల కాలికి శస్త్ర చికిత్స చేయించుకున్న మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావును పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పరామర్శించారు. ఆదివారం సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రిలో ఎంపీ రఘునందన్ రావును పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. భగవంతుడి కృపతో త్వరితగతిన కోలుకొని ప్రజాసేవలోకి రావాలని ఆకాంక్షించారు.



# బీజేపీ బీ.ఆర్.ఎస్ దొంగాట.. సునీల్ రావు, రవీందర్ సింగ్ వింత చేష్టల..?

### ● మల్యాల సుజిత్ కుమార్, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు




**కరీంనగర్,జూన్29(పీసీడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ పాలకవర్గం గడువు ముగియడం తో డివిజన్ హద్దుల కాల పరిమితి చెల్లడంతో ప్రభుత్వం వార్డుల పునర్విభజన జరిపి అందరి అభ్యంతరాలు స్వీకరించి తిరిగి డివిజన్ ల ఏర్పాటు పూర్తి చేయడం జరిగిందని ఇందులో అధికార పార్టీ కి ఏం సంబంధం ఉందని ప్రతిపక్షాల తీరును తప్పుబట్టారు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్. ఆదివారం డీసీసీ కార్యాలయంలో మాట్లాడుతూ బీజేపీ బీ ఆర్ ఎస్ నేతలు పారదర్శకంగా ఎన్నికల్లో పాల్గొని గెలిచే దమ్ము లేక కాంగ్రెస్ పార్టీ పై ఆరోపణలు చేస్తున్నారన్నారు. మొన్నటి వరకు పది సంవత్సరాలు బల్దియా లో ఉన్న కార్పొరేటర్ లు మేయర్ బి ఆర్ఎస్ బీజేపీ పార్టీ కి చెందిన వారేనని, ప్రజలను రెండు పార్టీలు స్మార్ట్ సిటీ పేరుతో మోసం చేశారని, వందలకోట్ల నిధుల గోల్ మాల్ చేశారని ఇప్పుడు అదే నేతలు ప్రజలను మభ్యపెట్టడానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం డివిజన్ ల ప్రక్రియ పారదర్శకంగా చేయలేదని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. యం.ఐ.యం, బి.ఆర్.ఎస్ సంకీర్ణంలోనే బల్దియా మేయర్లుగా పనిచేసిన సర్దార్ రవీందర్ సింగ్, సునీల్ రావు ఇద్దరూ కాంగ్రెస్ పార్టీ వైపు వేలెత్తి చూపిస్తూ వారిరువురు గతం మర్చిపోతున్నారన్నారు. ఇప్పుడు సునీల్ రావు బీజేపీ లో చేరి సర్దార్ రవీందర్ సింగ్ తిరిగి బి ఆర్ ఎస్ లో చేరి కుమ్మక్కయ్యి నగరపాలక ఎన్నికల్లో దొంగాట ఆడటానికి సిద్ధమయ్యారని, వీరి వింత చేష్టలను చూసి నగర ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు సుజిత్ కుమార్.

# 54వ డివిజన్లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎంఐఎం నగర అధ్యక్షుడు గులాం అహ్మద్..









**కరీంనగర్ టౌన్ జూన్ 29(పిసిడబ్ల్యు న్యూస్):** నగరంలోని 54 డివిజన్ కాశ్మీర్ గడ్డ రైతు మార్కెట్ ప్రాంతంలో సన్రైజ్ ఆసుపత్రి సౌజన్యంతో 54 వ డివిజన్ కార్పొరేటర్ ఇఫ్రా తహరిన్ ఆతిన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ వాసులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దాదాపు ఈ వైద్య శిబిరంలో 1000 మందికి పైగా వివిధ రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. రాబోయే రోజుల్లో ఆతిఫ్ ఆపిన డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉండి మరింత మెరుగైన సేవలు అందిస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ కు, ఆతిన తో.. పాటు రౌఫ్, సలీం తదితర వార్డు పెద్దలు ఆత్మీయంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సన్రైజ్ హాస్పిటల్ సిబ్బంది సూపర్వైజర్లు బాధ్యులు పాల్గొన్నారు.

# బోనాల పండుగను పురస్కరించుకుని నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్

### ● పటాన్‌చెరులో బోనాల పండుగను జూలై 21వ తేదీ సోమవారం నాడు నిర్వహించాలని నిర్ణయించబడింది




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 29(పిసిడబ్ల్యు న్యూస్):** పటాన్‌చెరు పట్టణంలోని రామాలయంలో బోనాల పండుగ తేదీ ఖరారు కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నేతృత్వంలో,కార్పొరేటర్ మెట్టు కుమార్ అధ్యక్షతన జరిగింది.సమావేశానికి మాజీ జడ్పీటీసీ మాదిరి జైపాల్ ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్, పటాన్చెరు ప్రముఖులు,పెద్దలు హాజరయ్యారు.సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు ఆశాడమాస బోనాల పండుగను జూలై 21వ తేదీ సోమవారం నాడు ఎంతో భక్తిశ్రద్ధలతో,వైభవంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ,తెలంగాణ సంస్కృతిలో బోనాల పండుగకు ప్రత్యేక స్థానం ఉంది.ఇది మన ఆత్మగౌరవం, భక్తిశ్రద్ధలకు ప్రతీకగా నిలుస్తుంది.పటాన్‌చెరులో ఈ పండుగను శుభ్రత, భద్రత, సమగ్రతతో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి, అని పిలుపునిచ్చారు. యువత భాగస్వామ్యంతో సామాజిక సమైక్యత మరింత బలపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, మాజీ జడ్పీటీసీ మాణిక్యం, ప్రతాప్ గౌడ్, ప్రకాష్ రావు, భోజయ్య,ఎట్టయ్య, వెంకటేష్, నరసింహచారి తదితర పట్టణ ప్రముఖులు, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంకు 29వ వార్షిక మహాజన సమావేశం






**వరంగల్, జూన్ 29 (పిసిడబ్ల్యు న్యూస్):** అర్బన్ కో –ఆపరేటివ్ బ్యాంకు 29 వ వార్షిక మహాజన సమావేశం ఆదివారం KR గార్డెన్స్, పోచమ్మ మైదాన్,లొ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు అధ్యక్షతన లొ జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.ఈ ఆర్థిక సంస్థములలో 14.24% వృద్ధితో డిపాజిట్లు రూ.219.20 కోట్లకు చేరినవి.రుణాల మంజూరలో 13.20% వృద్ధిలో రూ. 154.13 కోట్లకు చేరి మొత్తము బిజినెస్ రూ. 373. 43 కోట్లకు చేరుకున్నది.ఈ ఆర్థిక సంవత్సరములో స్థూల లాభం రూ. 3.03 కోట్లు కాగా అందులో రూ. 60.90 లక్షల ఆదాయపు పన్ను చెల్లించగా నికరలాభం రూ. 2.22 కోట్లు అర్జించింది.నిరర్థక ఆస్తులు ఈ ఆర్థిక సం?ములో స్థూల నిరర్థక ఆస్తులు 2.17% మరియు నీత నిరర్థక ఆస్తులు 0.791. ఉన్నదని తెలుపటకు సంతోషిస్తున్నాము.డిపాజిట్ దారులకు రిజర్వు బ్యాంకు నిబంధనల మేరకు DICGC ద్వారా రూ. 5 లక్షల వరకు ఇన్సురెన్స్ సౌకర్యం కలదు.ఈ ఆర్థిక సంవత్సరములో నూతనంగా 4 శాఖలను ప్రారంభించి. –నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము అవి గోపాల్ పుర్, మహబూబాద్. జనగాం మరియు వడ్డేపల్లి ల లో బ్యాంకు వైస్ చైర్మన్ తోట జగన్నాథం , డైరెక్టర్లు వేణుగోపాల్ ముందడ , కూరపాటి చంద్రమౌళి , తోట సంపత్ కుమార్ , మహమ్మద్ గౌసుద్దీన్ , ఒడితర పవన్ కుమార్ , బొమ్మినేని పాపి రెడ్డి , పొన్న హరినాథ్ గారు, పోలేపాక రవికుమార్ , బండారి భార్గవి , మంద స్వప్న , నామినేట్ డైరెక్టర్లు అపరాజు రాజేంద్రకుమార్ గారు, పుల్లూరి సుధాకర్ , బ్యాంకు ముఖ్య కార్యనిర్వాహణ అధికారి ఎం సత్యనారాయణ రావు , వరంగల్ కోదండ రాములు , హన్మకొండ సంజీవ రెడ్డి , అన్నమనేని జగన్మోహన్ రావు , సేల్స్ ఆఫీసర్ కె రవీందర్ తధితరుల పాల్గోన్నారు.

# మడేలేశ్వర స్వామి ఆలయ నిర్మాణం, రజక వృత్తి ధరల పెంపునకు తీర్మానం





**హుజురాబాద్,జూన్ 29 (పిసిడబ్ల్యు న్యూస్):** హుజురాబాద్‌లోని రజక సంఘం ఆదివారం మారుతి నగర్‌లో సమావేశమైంది. ఈ సమావేశంలో ముఖ్యంగా రజక వృత్తి ధరలను పెంచడం, అలాగే మడేలేశ్వర స్వామి ఆలయ నిర్మాణంపై కీలక తీర్మానాలు చేశారు. ఆలయ నిర్మాణ నిధి కోసం ఈ సందర్భంగా విరాళాలు సేకరించారు.ఈ కార్యక్రమానికి పలువురు దాతలు తమ వంతు సహాయం అందించారు. మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ కొలిపాక శ్రీనివాస్ రూ. 50,000, మాజీ కౌన్సిలర్ నల్ల సుమన్ రూ. 20,116, కొండపాక శ్రీనివాస్ రూ. 15,000 విరాళంగా ఇచ్చారు. అలాగే నల్ల బాలరాజ్, కొల్లిపాక శంకర్, కొలిపాక సారయ్య, నల్ల సదయ్య వంటి సంఘ సభ్యులు రూ. 10,000 చొప్పున విరాళాలు అందజేశారు.సంఘం నాయకులు మాట్లాడుతూ, పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా వృత్తి ధరలు పెంచడం వల్ల రజక కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం అవుతాయని అన్నారు. సంఘ సభ్యుల సమస్యలను సమష్టిగా పరిష్కరిస్తామని, ప్రతి ఒక్కరికీ సంఘం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో రజక సంఘం నాయకులు కొలిపాక సారయ్య, కొండపాక శ్రీనివాస్, నల్ల బాలరాజు, గోపు వెంకటేశ్వర్లు, కొలిపాక శ్రీనివాస్, కొలిపాక శంకరయ్య, అలాగే మహిళా విభాగం నుంచి కొండపాక లక్ష్మి, లలిత, నిమ్మటూరి రమ, కొలిపాక రాజేశ్వరి, గోపు శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు. సంఘ సభ్యులు, కులస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# కామారెడ్డి డిక్లరేషన్ బీసీలకు 42శాతం రిజర్వేషన్ తక్షణమే అమలు చేయాలి



**నరసింహుల పేట జూన్ 29 (పిసిడబ్ల్యు న్యూస్):** స్థానిక ఎన్నికల కంటే ముందు రిజర్వేషన్ అమలు కాని యెడల కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా బీసీ బలగం ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నారువరిపల్లి అనిల్ కుమార్ అన్నారు ఆదివారం ఆయన మాట్లాడుతూతెలంగాణలో బీసీ వర్గాల హక్కులను రక్షించడానికి రాష్ట్రంలోని ప్రతి ఒక్క బీసీ ముందుకు రావాలని సోషల్ జస్టిస్ పార్టీ రాష్ట్ర యువజన అధ్యక్షుడు వరిపల్లి అనిల్ కుమార్ పిలుపునిచ్చారు.గతంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇస్తామని అధికారికంగా హామీ ఇచ్చింది ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికే 18 నెలలు గడిచిపోయింది అని మరియు బీసీల రిజర్వేషన్ అమలు అయ్యాకనే రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు కంటే ముందే కామారెడ్డి డిక్లరేషన్ హామీని కచ్చితంగా అమలు చేయాలి.చేయని యెడల బీసీ ప్రజలు రాష్ట్రవ్యాప్తంగా జరగబోయే స్థానిక ఎన్నికల్లో బీసీ అభ్యర్థులు స్వయంగా బరిలోకి దిగుతారు" అని స్పష్టంచేశారు. "బీసీ వర్గాల రిజర్వేషన్ పై నిర్లక్ష్యం చేస్తే కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అని హెచ్చరించారు.సామాజిక న్యాయం కోసం బీసీ వర్గాలు ఎప్పుడూ వెనక్కి తగ్గవు.కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోకపోతే రాష్ట్రంలో మరో బీసీ ఉద్యమం పుట్టుకొస్తుంది మరియుఇది కేవలం ఒక వ్యక్తి మాట కాదు ు కోట్లాది బీసీ వర్గాల ఆశ. రాష్ట్రంలోని అన్ని బీసీ వర్గాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉండాలి" అని అనిల్ కుమార్ పిలుపునిచ్చారు.

# ఫోన్ ట్యాపింగ్‌లో కల్వకుంట్ల కుటుంబం జైలుకు వెళ్లడం ఖాయం...

- వ్యక్తిగత హక్కులను కాలరాసిన చేసిన కేసీఆర్ కుటుంబం
- 10 సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు
- పది సంవత్సరాలలో అవినీతి అక్రమాలు భూ కబ్జాలు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదు
- కాళేశ్వరంలో లక్షల కోట్లు దోచుకొని దాచుకున్నారు
- ఫోన్ ట్యాపింగ్ పై ప్రశ్నిస్తే దాడులు చేయడం సరికాదు
- ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- మరో 10 సంవత్సరాల పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఉండాలని ప్రజలు అనుకుంటున్నారు
- అన్ని వర్గాల సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్...



**సిద్ధిపేట,జూన్29(పీసీడబ్ల్యూ న్యూస్):** ఫోన్ ట్యాపింగ్ లో కల్వకుంట్ల కుటుంబం జైలుకు వెళ్లడం ఖాయం అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ మాట్లాడుతూ కెసిఆర్ మాటలు నమ్మిన ప్రజలు రెండు సార్లు అంటే 10 సంవత్సరాల పాటు పాలన అందించేందుకు అవకాశాన్ని ఇచ్చారు అని అన్నారు. కానీ కెసిఆర్ మాత్రం కల్వకుంట్ల కుటుంబం సంక్షేమం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదు అని అన్నారు. 10 సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు అని అన్నారు. కెసిఆర్ పది సంవత్సరాల లో అవినీతి అక్రమాలు భూ కబ్జాలు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదు అని అన్నారు. నీళ్లు నిధులు నియామకాలు అంటూ నీళ్ల పేరిట కాళేశ్వరంలో లక్షల కోట్లు దోచుకొని దాచుకున్నారు అని ఉద్యోగాల కోసం పేపర్ లీకేజీల ద్వారా అమ్ముకున్నారు అని నిధులు కలవకుండా కుటుంబానికి దక్కాయి అని అన్నారు. పది సంవత్సరాలలో ప్రతిపక్ష నాయకుడు లేకుండా ఉండాలని అధికారం కోసం పాకులాడేందుకు అడ్డమైన పనులు చేస్తూ ఫోన్ ట్యాపింగ్ లకు పాల్పడ్డారు అని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వల్ల వ్యక్తిగత హక్కులను కేసీఆర్ కుటుంబం కాల రాసింది అని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ పై ప్రశ్నిస్తే దాడులు చేస్తూ ప్రజలను భయపెడుతున్నారు అని అన్నారు. మీ దాడులకు కాంగ్రెస్ ప్రభుత్వం భయపడదు అని దాడులు చేసే వారిపట్ల ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది అని అన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేరుస్తున్నారు అని అన్నారు. మరో 10 సంవత్సరాల పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఉండాలని ప్రజలు అనుకుంటున్నారు అని అన్ని వర్గాల సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలు అండగా నిలవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యాదారి మధు రాష్ట్ర మైనార్టీ సెక్రటరీ అర్షద్ ఎన్ ఎస్ యు నాయకులు బబ్బు, శ్రీకాంత్ శేఖర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ ఇచ్చారు అవకాశం...బీజేపీకి ఇవ్వండి అధికారం...

- రైతును రారాజు చేయడమే మోదీ సర్కార్ లక్ష్యం
- పసుపు బోర్డు సాధించుకున్న ఇందూర్ రైతులు హీరోలు
- ధర్మపురి అరవింద్ పసుపు అరవింద్ అయ్యారు
- ఇందూరు రైతు మహాసమ్మేళన సభలో కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు
- బండి సంజయ్ పేరు ప్రస్తావించగానే చప్పట్లతో దద్దరిల్లిన సభ
- ప్రజా స్పందనను ఆస్వాదిస్తూ సంజయ్ ప్రసంగాన్ని విన్న అమిత్ షా











**నిజామాబాద్,జూన్29(పీసీడబ్ల్యూ న్యూస్):** "తెలంగాణ ప్రజలారా మీరు అందరికీ ఇచ్చారు అవకాశం. ఈసారి బీజేపీకి ఇవ్వండి అధికారం" అంటూ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రజలను అభ్యర్థించారు. నిజామాబాద్ లో ఈరోజు పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభోత్సవం అనంతరం పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో జరిగిన రైతు మహా సమ్మేళన సభలో కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ రాష్ట్ర అద్యక్షులు జి.కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీలు ధర్మపురి అరవింద్, ఈటల రాజేందర్, ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అంజిరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణగుప్త, పసుపు బోర్డు ఛైర్మన్ పల్లె గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ లేచి మాట్లాడేందుకు సిద్ధమవ్వగానే చప్పట్లతో సభ దద్దరిల్లింది. ప్రజా స్పందనను చూసిన అమిత్ షా నవ్వుతూ బండి సంజయ్ ప్రసంగాన్ని ఆలకించారు. బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు...నిజామాబాద్ జిల్లా వాళ్లు గొప్పోళ్లు. మీరు కొట్లాడి సాధించుకున్నరు. మీరంతా లేచి అమిత్ షాకు ధన్యవాదాలు తెలపాలని కోరుతూ చప్పట్లు కొట్టండి(అందరూ లేచి నిలబడి చప్పట్లు కొట్టారు). ఇందరూ రైతులు హీరోలు. మీరు చేసిన ఉద్యమాలు మామూలు కాదు. అరవింద్ ను అంతా పసుపు అరవింద్ అంటున్నారు. మాది రైతు ప్రభుత్వం. రైతును రాజును చేయాలనేది గత నినాదం కానీ రైతును రారాజు, మహారాజు చేయాలనేది మోదీ సర్కార్ నినాదం. తెలంగాణ ప్రజలారా మీ అందరినీ ఒకటే కోరుతున్నా అందరికీ ఇచ్చారు అవకాశం బీజేపీకి ఇవ్వండి అధికారం.

# మాదిగలకు అండగా ఉంటూ సేవ చేస్తా...

- రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్...
- మాదిగలకు పని చేసే విషయంలో అందరికంటే ముందు ఉంటానని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అల్లూరి లక్ష్మణ్ కుమార్...






**అల్గునూరు,జూన్29(పీసీడబ్ల్యు న్యూస్):** ఆదివారం అల్గునూరులోని కేఎంఆర్ ఉన్నతి కన్వెన్షన్ లో మాదిగ అఫీషియల్ కాంగ్రెస్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తాను సామాన్య వ్యక్తినని, కష్టం తెలిసిన వాడినని, అందుకే అందరి కొత్త సుఖాల్లో పాలుపంచుకుంటానని చెప్పారు. జెడ్పిటిసిగా పని చేసిన కాలంలో తాను పాలకుల నుంచి అనేక అవమానాలు ఎదుర్కొన్నానని, ఆ కసితోనే తాను జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే కాగలిగన్నారు. ఇప్పుడు మీ అందరి సహకారంతో మంత్రి అయ్యానని చెప్పారు. నాలుగు శాఖలకు సంబంధించి బడ్జెట్ కేటాయించే శాఖలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రిని చేశారన్నారు.మరో ముఖ్య అతిథి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మాదిగ అని చెప్పుకోలేని స్థితి నుంచి మాదిగ అని గర్వంగా చెప్పే స్థాయికి మాదిగ జాతి చేరుకోవడం శుభ పరిణామమని అన్నారు. వర్గీకరణతో మాదిగల బతుకులు మరింత బాగుపడతాయని ఆయన చెప్పారు. 30 ఏళ్ల వర్గీకరణ పోరాటం ముగింపు పలికిందని, సుదీర్ఘకాలం ఈ ఉద్యమాన్ని నడిపిన మందకృష్ణ మాదిగకు ఆ క్రెడిట్ దక్కుతుంది అని చెప్పారు. అలాగే మాజీ ఎమ్మెల్యే మోతుకు పెల్లి నరసింహులు పోరాటం కూడా స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. అలాగే మాదిగలకు ఇచ్చిన హామీ మేరకు వర్గీకరణ ఆమోదింపజేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి అభినందనీయుడని ఆయన చెప్పారు. వర్గీకరణ గ్రహణం వీడినందున ఇక నుంచి మాదిగల ఇళ్లల్లో వెలుగులు నిండాలని, అన్ని దాంట్లో మనం ఉండాలని, భవిష్యత్తులో మరింత రాణించాలని ఆయన ఆకాంక్షించారు. మాదిగలు విద్యకు దూరమవడం ఆందోళనకరమని ఆయన పేర్కొన్నారు. అందువల్ల మాదిగలు తమ పిల్లలను తప్పకుండా చదివించాలని, విద్యలో రాణిస్తేనే భవిష్యత్తు అద్భుతంగా ఉంటుందని ఆయన చెప్పారు.తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూజాతీయ ఉద్యమంలో మాదిగల పాత్ర ఘనమైనదన్నారు. మాదిగ జాతి మహెూన్నతమైన జాతి అని ఆయన పేర్కొన్నారు.దేశ సైనికులకు చెప్పులు కుట్టిన ఘనత మా జాతికే దక్కిందని ఆయన గర్వంగా చెప్పారు. గతంలో పోలియోకు మందు ఇచ్చిన జాతి కూడా మాదేనని చెప్పారు. వర్గీకరణలో కూడా మన జాతి ముందుందని ఆయన చెప్పారు.ప్రజాపాలన లో కూడా మనం ఎవరికీ తక్కువ కాదన్నారు.జగ్జీవన్ రామ్ పోరాటం చేయడం వలనే మన దేశంలో రిజర్వేషన్లు నడుస్తున్నాయని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పాలనలోని దళితులకు మేలు జరిగిందని, అప్పుడు ఎస్సీ, ఎస్టీలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తే , మళ్లీ ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రేవంత్ రెడ్డి దళితులతోపాటు నిరు పేదలకు ఇల్లు ఇస్తున్నారని ఆయన గుర్తు చేశారు.అందుకే రేవంత్ రెడ్డికి మాదిగ జాతి పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన పేర్కొన్నారు. మాదిగ జాతికి న్యాయం జరిగే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏబీసీడీ వర్గీకరణ చేసిందని ఆయన చెప్పారు.మన మంత్రులు, ఎమ్మెల్యేల సహకారం వల్లనే వర్గీకరణ సాధ్యమైందని ఎమ్మెల్యే మందుల సామెల్ చెప్పారు. మాదిగల డిమాండ్ మేరకే లక్ష్మణ్ కుమార్ కు మంత్రివర్గ విస్తరణలో ప్రాతినిధ్యం లభించిందని ఆయన చెప్పారు.వర్గీకరణ తోనే సంబరపడకూడదన్నారు. ఈ విషయమై హైదరాబాద్ లో 10 లక్షల మంది మాదిగలతో నిర్వహించ తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి అన్ని జిల్లా నుంచి మాదిగలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు. సామాజిక న్యాయం అందించడం బీజేపి వల్ల ససేమిరా సాధ్యం కాదని ఆయన విస్పష్టం చేశారు.గొడ్డు కూర తినద్దని, మా ఆహారపు అలవాట్లు, ఆచార వ్యవహారాలు,మాట,యాసలపై ఆంక్షలు విధించడానికి వారికి హక్కు ఎక్కడిదని ఆయన సూటిగా ప్రశ్నించారు. మాదిగ జాతికి జరుగుతున్న అన్యాయాలపై కలిసికట్టుగా పోరాడవలసిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ చింతకింది ఖాసీం, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో మరో మూడు నెలలు అక్రిడేషన్స్ గడువు పెంపు...

## - అక్రిడేషన్ల గడువు పెంపు మరో మూడు నెలల పొడగిస్తూ ఉత్తర్వులు...




**హైదరాబాద్,జూన్29(పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల అక్రిడేషన్ల గడువును పొడిగిస్తూ తెలంగాణ రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక శనివారం ఉత్తర్వులు జారీచేశారు. అక్రిడేషన్ల గడువును మరో మూడు నెలల పొడగించారు. వచ్చే సెప్టెంబర్ వరకు ఇప్పుడున్న అక్రిడేషన్లు కొనసాగుతాయి. జిల్లాలు, రాష్ట్ర స్థాయి అక్రిడెషన్లకు ప్రభుత్వ పొడగింపు వర్తించనుంది.

# జూలై 21న పటాన్చెరులో బోనాల పండుగ





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 29(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆషాడ మాసంలో నిర్వహించే బోనాలను పటాన్చెరు పట్టణంలో జులై 21వ తేదీ సోమవారం నిర్వహించేందుకు పట్టణ పుర ప్రముఖుల సమావేశంలో నిర్ణయించినట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బోనాల పండుగ ఏర్పాట్లపై ఆదివారం ఉదయం పటాన్చెరు పట్టణంలోని శ్రీ కోదండ సీతారామస్వామి దేవాలయంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అధ్యక్షతన పట్టణ పుర ప్రముఖుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ 21వ తేదీన నిర్వహించనున్న బోనాల పండుగ సందర్భంగా ప్రభుత్వం తరఫున అన్ని దేవాలయాల వద్ద పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో.. ఆనందోత్సాహాల మధ్య పండుగను నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఆత్మీయ భరోసా అందించాలి

## - డిబిఎఫ్ హనమకొండ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్



**హసన్ పర్తి : జూన్ 29(పిసిడబ్ల్యూ న్యూస్):** భూమి లేని నిరుపేద కుటుంబాలకు ఆత్మీయ భరోసాను యుద్ధ ప్రాతి పదికన అంధించాలని డిబిఎఫ్ హనమకొండ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్ అన్నారు. భూమి లేని నిరు పేదలకు ప్రభుత్వం ఆసరాగా ఆత్మీయ భరోసా ఇస్తానని చెప్పిన ప్రభుత్వం, నేటికి అందించక పోవడం సరికాదన్నారు. ఆత్మీయ భరోసాకి బడ్జెట్ లో కేటాయించిన నిధులను పూర్తి స్థాయి లో అందించాలని కోరారు. గ్రామల్లో నిరుపేద కుటుంబలకు చేరిన వారు మాత్రమే అర్హులైన వారు ఉంటారన్నారు. తప్పకుండా ఆత్మీయ భరోసా అందిచాలని ప్రభుత్వాన్నీ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ 65 వ డివిజన్ అధ్యక్షుడు ఈసంపల్లి కిరణ్, జిల్లా నాయకులు అనిల్, డివిజన్ నాయకులు, క్రాంతి, సంతోష్, ఎమ్మార్పీఎస్ నాయకులు సందేల మోహన్, రాజు, తధితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**చిట్యాల, జూన్ 29(పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలం లోని జూకల్ గ్రామం వాస్తవ్యుడు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు సూర నరేందర్ గారి కుమార్తె నూతన వస్త్ర ఫలం పుష్పాలంకరణ ఫంక్షన్ కి హాజరైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య , జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మరియు మాజీ జెడ్పీటీ సభ్యులు ఫోరం సమ్మయ్య గారు ,పిఎసిఎస్ మొగుళ్ళపల్లి చైర్మన్ లింగారావు ,చిన్నారిని ఆశీర్వదించి దీవించారు. బీసీ సెల్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ,యూత్ నాయకులు చిరంజీవి ,రాజు ,రాజేశ్వరరావు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విగ్రహ పనుల పరిశీలన

**● భారత రాజ్యాంగ పీత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణ పనుల పరిశీలన**

**మహబూబాబాద్ జూన్ 29(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ, మహబూబాబాద్ జిల్లా పర్యటనకు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనకు విచ్చేస్తున్న సందర్భంగా అదేరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణ మహబూబాబాద్ పట్టణంలోని హరిజనవాడ సెంటర్లో విగ్రహావిష్కరణ కార్యక్రమం ఉంటుంది. విగ్రహావిష్కరణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని మహబూబాబాద్ మున్సిపల్ డి ఈ ఉపేందర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కటుకూరి ప్రసాద్, తప్పట్ల వీరన్న, తప్పట్ల చాణిక్య, మంగళపల్లి రాజకుమార్ మరి కొంతమంది యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ లింగంపల్లి బిక్షమయ్య మృతి

**- నివాళులర్పించిన నోపా మహబూబాబాద్ జిల్లా కమిటీ...**





**మహబూబాబాద్ జూన్ 29(పిసిడబ్ల్యూ న్యూస్):**కడసారి కామ్రేడ్కు కన్నీటి జోహార్లు అర్పించిన నోపా జిల్లా బృందం నొప అధ్యక్షులు ఎలమందల కృష్ణ ప్రసాద్, కొండూరి వెంకన్న, జంపాల యాకన్న,కొలిపాక మల్లయ్య, తక్కెళ్ళపల్లి వీరభద్రం, నేల పోగుల దుర్గయ్య, ఎడ్ల దశరథం, ఆగుత్తి సురేష్,తక్కలపల్లి శ్రీనివాస్, లింగంపల్లి శ్రీనివాస్,లింగంపల్లి విక్రమ్, తక్కెళ్ళపల్లి రాకేష్, బంధుమిత్రులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**షాద్ నగర్, జూన్ 29(పిసిడబ్ల్యూ న్యూస్):**షాబాద్ మండల పరిధిలోని సర్దార్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన 1991-92 విద్యార్థులు ఘనంగా ఆత్మీయ సమ్మేళన ఆదివారం నాడు షాద్ నగర్ లో ఏ బి ఫంక్షన్ హాల్ కార్యక్రమాన్ని నిర్వహించారు పలువురు ఉపాధ్యాయులకు విద్యార్థులు ఘనంగా సన్మానించారు అనంతరం వారు ఏ ఏ పొజిషన్లో ఉన్నారో ఒకరికి ఒకరు వారి క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఈ పాఠశాలలో విద్యను అభ్యసించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు అప్పుడు చదువుకునే రోజుల్లో క్రమశిక్షణతో విద్యను అభ్యసించినందుకే మేము ప్రయోజకులము అయ్యామని తెలిపారు. ఉపాధ్యాయులు, అడివప్ప,యాదగిరి చారి,లక్ష్మయ్య, పూర్వవిద్యార్థులు, రామచంద్రయ్య,శ్రీశైలం,సుదర్శన్,యాదగిరి విజయలక్ష్మి, రమాదేవి,శోభారాణి,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# పెన్షన్ 6000లకు పెంచి,పెండింగ్ పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలి

**● స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పిస్తూ అసెంబ్లీలో చట్టం చేయాలి**

**● వికలాంగుల కార్పొరేషన్ను బలోపేతం చేసి, ప్రతి జిల్లాలో టీసీపీసీ కేంద్రాలను ఏర్పాటు చేయాలి**

**● జులై 21న కలెక్టర్ కార్యాలయల ముట్టడి**

**● జూలై 5 నుండి 21 వరకు రాష్ట్ర వ్యాప్త క్యాంపెయిన్ ● NPRD రాష్ట్ర కమిటీ తీర్మానం**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 29(పిసిడబ్ల్యూ న్యూస్):**వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం ఆర్ వెంకటేష్ అధ్యక్షతన జూన్ 28 నాడు జరిగింది. ఈ సమావేశంలో గత కార్యక్రమాలను సమీక్షించి, భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరిగింది.సమావేశంలో అమోదించిన తీర్మానలను పత్రికలకు విడుదల చేస్తున్నాం. పెండింగ్ పెన్షన్స్ మంజూరు, స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పిస్తూ అసెంబ్లీలో చట్టం చెయాలనీ, వికలాంగుల కార్పొరేషన్ను బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 5 నుండి 21 వరకు రాష్ట్ర వ్యాప్త క్యాంపెయిన్ నిర్వహించాలని సమావేశంలో తీర్మానం చేయడం జరిగింది.జూలై 5 న రాష్ట్ర వ్యాప్తంగా తహసీల్దార్ లకు వినతి పత్రాలు ఇవ్వాలని, జులై 7 నాడు జిల్లా కేంద్రాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించడం జరుగుతుంది. జూలై 10న రాష్ట్ర కేంద్రంలో రాజకీయ పార్టీలు, వికలాంగుల సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది. జూలై 21 న రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయల ముందు ధర్నాలు నిర్వహించడం జరుగుతుంది. రాష్ట్రంలో 24.85 లక్షల మంది చేయూత పెన్షన్స్ కోసం దరఖాస్తూ చేసుకున్నారు.పెండింగ్ పెన్షన్స్ మంజూరు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది.స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పిస్తూ అసెంబ్లీలో చట్టం చేయాలి. తెలంగాణ రాష్ట్రంలో వికలాంగుల కార్పొరేషన్ను బలోపేతం చేయాలని, ప్రతి జిల్లాలో టీసీపీసీ లను ఏర్పాటు చేయాలి.వికలాంగుల కార్పొరేషన్లో క్యాడర్ స్ట్రెంత్ ప్రకారం ఉద్యోగలను ప్రకటించి, ఖాళీగా ఉన్న ఉద్యోగలను వెంటనే భర్తీ చేయాలి.అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000 లకు వెంటనే పెంచి అమలు చేయాలి. పెన్షన్ పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుంది.వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న రాష్ట్ర వ్యాప్త క్యాంపెయిన్లో వికలాంగులు పాల్గొని జయప్రదం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపునిస్తుంది.

# కనికరం లేని ప్రభుత్వము?

**● కాలగర్భంలో కలిసిపోతున్న పదవి విరమణ ఉద్యోగుల పరిస్థితి చూడండి? ● ఎండి సజ్జనార్ ఒక్కడు బాగుంటే చాలా - ఆవేదన వ్యక్తం చేస్తున్న ఆర్టీసీ పదవి విరమణ ఉద్యోగులు? ● అలిసి, సోలిసిన ఆత్మీయ సమ్మేళనం**



**తొర్రూరు ప్రతినిధి, జూన్29(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆత్మీయ సమ్మేళనం అంటే జీవితంలో గడిచిన సంఘటనలను గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించు కోవడం కొరకే ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకుంటారు. వీరి ఆత్మీయ సమ్మేళనంలో ఆనందం కన్నా ఆవేదన ఎక్కువ అనిపిస్తుంది. కనికరం లేని ఓ ప్రభుత్వము మాకు కన్నీరే మిగులుస్తారా చివరిదాకా చేతిలో స్టీరింగ్ లాగా మా జీవితాలతో చెలగాటమాడుతున్నారు?, వాహనానికి బిగించిన సైలెన్సర్ లాగా ఆఫీసు గదిలో మీరు ఏర్పాటు చేసుకుంటే మా ఆవేదనలు ఆక్రోసాలు మాకు రావలసిన బకాయిలు మేము పడుతున్న బాధలు అనారోగ్యాలతో గొంతెత్తి అరవలేకపోతున్నాం ఎండీ సజ్జనాలు చేతిలో మా జీవితాలు ఒక్కొక్కరుగా మాయం కావాల్సిందేనా?. మాకు రావలసిన బాకీలను అందచేసేందుకు ప్రభుత్వానికి మా బాధలు తెలిపి ఆదుకోవలసిన మీరే సైలెన్సర్లల చల్లగా ఉంటే ఎలా?. పదవి విరమణ పొందిన ఆర్టీసీ ఉద్యోగుల పై కన్నెర్ర చేయకుండా ప్రభుత్వానికి మీరు వారధిగా మా జీవితాలలో వెలుగు నింపుతారని ఆశిస్తున్నాం.వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలంలోని అన్నారం షరీఫ్ దర్గా ప్రాంతంలో పదవి విరమణ పొందిన ఆర్టీసీ ఉద్యోగులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఏర్పాటు చేసుకున్నారు. ఎంతో ఆనందంగా గడపాల్సిన ఈరోజు వారి బాధలను వెల్లపుచ్చుకుంటూ కలకాలం కలిసి ఉండాలని కోరుకున్న మిత్రులందరు ఒక్కొక్కరిగా అనారోగ్యానికి గురై ఉద్యోగ విరమణ పొందిన వేతనం చేతికి అందక ముందే కాలం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పదవి విరమణ పొందిన ఆనందం లేకుండా ప్రభుత్వం వారికి రావాల్సిన నిధులను రాకుండా చూస్తున్నారని వారి పిల్లల చదువులు, కూతుర్ల వివాహం, వృద్ధాప్యంలో ఆనందంగా జీవించాల్సిన పరిస్థితి లేకుండా చేస్తున్నారని ఎండి సజ్జనార్ ఇప్పటికైనా పదవి విరమణ పొందిన ఉద్యోగులకు వెంటనే వారికి రావాల్సిన డబ్బులను మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు జి ఆర్ చంద్రయ్య, కార్యదర్శి పంజాల వెంకన్న గౌడ్, సలహాదారుడు కె.వి స్వామి. మిగతా పదవీ విరమణ పొందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడు,కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు



**వరంగల్, జూన్ 29(పిసిడబ్ల్యూ న్యూస్):** ఐకమత్యమే బలం అని, అవసరమైన ప్రతి సందర్భంలో కూడా మరింత ఐక్యత ప్రదర్శిస్తూ ముందుకు సాగాలని మున్నూరుకాపు ప్రముఖులు పిలుపునిచ్చారు.మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల పదవులకు హైదరాబాద్ జలవిహార్ ప్రాంగణంలో ఆదివారం ఎన్నికలు జరిగాయి.ఎన్నికలు ప్రశాంతంగా ముగిసిన అనంతరం జరిగిన సమావేశంలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,మాజీ మంత్రి జోగు రామన్న, ఎన్నికల ప్రధానాధికారిగా వ్యవహరించిన రిటైర్డ్ ఐపీఎస్ అధికారి జే.డీ.లక్ష్మీనారాయణ, సంఘం అత్యున్నత నిర్ణాయక మండలి అపెక్స్ కౌన్సిల్ సభ్యులు సీ.విఠల్,రౌతు కనకయ్య,మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్,మీసాల చంద్రయ్య, పటేల్ ఎంటర్ ప్రెన్యూర్స్ ప్రముఖులు డాక్టర్ పీఎల్ఎన్ పటేల్ తదితర ప్రముఖులు ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాపులు చూపిన ఐక్యతను, శక్తిని స్ఫూర్తిగా తీసుకుని మున్నూరుకాపులం ముందుకు సాగుదామన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో మున్నూరుకాపులు బీఆర్ఎస్ నుంచి 10మంది ఎమ్మెల్యేలుగా ఎన్నికయితే, కాంగ్రెస్ నుంచి 2023లో ఒక్కరు మాత్రమే ఎన్నికయ్యారని తెలిపారు.గత 75ఏండ్లలో మున్నూరుకాపు మంత్రి లేని కేబినెట్ ఇదొక్కటేనని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు.కులగణన సందర్భంగా పాలకులు మున్నూరుకాపు జనాభాను తక్కువ చేసి చూపడం కూడా ఒక కుట్రేనని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.మనమందరం వివిధ సంఘాలుగా కాకుండా అపెక్స్ కౌన్సిల్ పొందుపర్చిన రాజ్యాంగం ప్రకారం"ఒకే కులం-ఒకే సంఘం"నినాదంతో ముందుకు సాగడం ద్వారా మరింత ఐకమత్యాన్ని ప్రదర్శించాల్సిన అవసరం ఉందన్నారు.సంఘం మాజీ అధ్యక్షుడు కొండా దేవయ్య అనవసరమైన వాదనతో రాజ్యాంగానికి విరుద్ధంగా వేరుపడడం విచారకరమని ఎంపీ వద్దిరాజు చెప్పారు.అపెక్స్ కౌన్సిల్ అత్యున్నత నిర్ణాయక మండలి అని,ఇదే సుప్రీం అని,దాని నిర్ణయాలే ఫైనల్ అని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.భవిష్యత్తులో మున్నూరుకాపులంతా ఒకే గొడుగు కిందకు వస్తారన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.మన పిల్లలను బాగా చదువిస్తూ,వ్యాపార రంగంలో అడుగుపెట్టి ఆర్థికంగా బలపడుతూ రాజ్యాధికారం దిశగా అడుగులేద్దామని, ఇందుకు ఐకమత్యంతో ముందుకు సాగుదామని ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు.మనం గతంలో అనుకున్న మాదిరిగా హైదరాబాద్ నగరంలో భారీ బహిరంగ జరిపి మున్నూరుకాపుల సంఘటిత శక్తిని లోకానికి చాటి చెబుదామని ఎంపీ వద్దిరాజు చెప్పారు.మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ,మన జనాభాను తక్కువ చేసి చూపించడం రాజకీయంగా అణచివేయాలని కుట్ర పన్నారన్నారు. మంత్రిమండలిలో మున్నూరుకాపు వారికి చోటివ్వకపోవడం బాధాకరమని చెప్పారు.అపెక్స్ కౌన్సిల్ సభ్యులు సీ.విఠల్ మాట్లాడుతూ, సంఘం ఎన్నికలు గొప్పగా, ప్రజాస్వామ్యయుతంగా జరిగాయన్నారు.అపెక్స్ కౌన్సిల్ రూపొందించిన నియమ నిబంధనలు (బై లా) దేశ ప్రజలకు భారత రాజ్యాంగం మాదిరిగా మున్నూరుకాపులకు రాజ్యాంగం వంటిదన్నారు.మన సంఘాన్ని గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిర్మించుకుంటూ, బలోపేతం చేసుకుంటూ హైదరాబాద్ నగరంలో భారీ బహిరంగ జరుపుకుందామని తెలిపారు.అపెక్స్ కౌన్సిల్ సభ్యులు రౌతు కనకయ్య మాట్లాడుతూ,రాష్ట్రంలో అత్యధిక జనాభా మున్నూరుకాపులదేనని స్పష్టం చేశారు.నిబద్ధతతో పని చేసుకుంటూ ముందుకు సాగితే ఏదైనా సాధించవచ్చని, త్వరలో రాజకీయ తరగతులు కూడా నిర్వహించుకుని రాజ్యాధికారం సాధించుకునే దిశగా వడివడిగా అడుగులేద్దామన్నారు.స్వర్గీయ బొజ్జం నర్సింహులు రాసిన "మున్నూరుకాపు కుల అధ్యయనం 1920-67 పుస్తకాన్ని ఎంపీ రవిచంద్ర, ఐపీఎస్ మాజీ అధికారి జే.డీ.లక్ష్మీనారాయణలకు కనకయ్య బహుకరించారు. సమావేశం లో మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో మన ఐక్యత,సత్తా చూపించాల్సిన అవసరం ఉందన్నారు. అపెక్స్ కౌన్సిల్ సభ్యులు విఠల్, కనకయ్య,మీసాల చంద్రయ్య,ఎన్నికల ప్రధానాధికారి జే.డీ.లక్ష్మీనారాయణ, అధికారులు మంగపతి బాబు,ఎర్రా నాగేంద్రబాబు, ఊసా రఘు, లవంగాల అనిల్ తదితర ప్రముఖులు కొనియాడారు.



## ఏం ఉద్ధరించారని ఇందిరమ్మ పేరు




**హైదరాబాద్** : వివిధ ప్రాంతాల నుంచి హైదరాబాద్ నగరానికి చదువుకోడానికి, ఉద్యోగం కోసం, కూలీ పనులు చేసుకోడానికి వచ్చిన వారందరికి రూ.5కే భోజనం పెట్టేందుకు కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పిన అన్నపూర్ణ క్యాంటీన్లు నేడు ఎంతో మంది ఆకలి తీర్చాయి. అలాంటిది ఏం ఉద్ధరించడానికి అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్చి ఇందిరమ్మ పేరు పెడుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఎంతో మంది పేదల ఆకలి తీర్చిన అన్నపూర్ణ క్యాంటీన్లకు ఇందిరమ్మ క్యాంటీన్లుగా పేరు మార్చడంపై గ్రేటర్‌లోని బీఆర్ఎస్ కార్పొరేటర్లంతా ఒక్కసారిగా భగ్గుమన్నారు. అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్చొద్దంటూ జీహెచ్ఎంసీ కార్యాలయం వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. కార్పొరేటర్లు నిర్వహించిన ధర్నాకు సంఘీభావం తెలిపేందుకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని, ఎమ్మెల్యే ముఠాగోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.. 'మనం తినే భోజనాన్ని, రైతు పండించే ధాన్యాన్ని అన్నపూర్ణతో కీర్తిస్తుంటారు.పేద ప్రజలకు తిండి పెట్టేందుకు కేసీఆర్ అన్నపూర్ణ క్యాంటీన్లను నెలకొల్పారు. గ్రేటర్‌వ్యాప్తంగా 150 క్యాంటీన్లను పెట్టి పేదవాడి కడుపు నింపారు. ఎంతో మంది పేదలకు రూ.5లకే కడుపు నింపారు. అలాంటి అన్నపూర్ణ క్యాంటీన్ పేరును తీసేసి ఇందిరమ్మ పేరు పెట్టేందుకు కాంగ్రెస్ సర్కారు నిర్ణయం తీసుకోవడం సిగ్గుచేటు. కేసీఆర్ హయాంలో 150 క్యాంటీన్లను ఏర్పాటు చేస్తే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలకులు ఒక్క క్యాంటీన్ కూడా అదనంగా పెంచకుండా, 20కి పైగా క్యాంటీన్లు మూసేసింది. వాటిని తెరిపించకుండా పేర్లు మార్చే పనిపెట్టుకున్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కనీసం ఆ ఆహారం నాణ్యత పరిశీలించకుండా, మరిన్ని కొత్తవి నెలకొల్పేందుకు ఎలాంటి ప్రయత్నం చేయడం లేదు.ఒకవేళ పేరు మార్చే ఉద్దేశం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంటే కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలి. 150 కార్పొరేటర్లలతో పాటు, ఎక్స్ అఫిషియో సభ్యుల అభిప్రాయాలు తీసుకోవాలి. కానీ అవేవీ చేయకుండానే సొంత నిర్ణయాలు తీసుకోవడం దేనికి సంకేతం. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన పథకాలు ఏమైనా ఉంటే వాటికి ఆ పేరు పెట్టుకోండి. అంతేతప్ప ఎన్నోరోజులుగా పేదప్రజలకు పరిచయమైన పేరును మార్చితే ఊరుకోం. కావాలంటే మీ ఆరు గ్యారెంటీలకు ఆ పేర్లు పెట్టుకోండి. ప్రజలకు ఉపయోగపడే పథకాలకు పేర్లు మార్చకుండా అమలు చేయండి.గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేస్తే ఆ పేరు మార్చకుండా దాన్ని అమలు చేసిన ఘనత కేసీఆర్‌ది. వీలైతే ప్రస్తుతమున్న క్యాంటీన్లకు తోడు మారో 500 క్యాంటీన్లు ఏర్పాటు చేయండి. అమ్మవారి పేరైన అన్నపూర్ణ పేరును తీసేసి మీ పార్టీ నాయకుల పేర్లు పెట్టుకోవడం సిగ్గుచేటు. వెంటనే ఈ ప్రతిపాదనను వెనక్కి తీసుకోకపోతే జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న ప్రతి క్యాంటీన్ వద్ద బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తారు' అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నిరసనలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.అమ్మపేరు తీసేస్తారా..అమ్మవారైన అన్నపూర్ణ పేరు తీసేసి ఇందిరమ్మ పేరు పెట్టడం దేనికి సంకేతమని బీఆర్ఎస్ కార్పొరేటర్లు మండిపడ్డారు. జీహెచ్ఎంసీ కార్యాలయ ప్రాంగణంలో ప్లకార్డులతో ధర్నా నిర్వహించారు. ధర్నా ఉందని తెలుసుకున్న పోలీసు యంత్రాంగం అప్పటికే అప్రమత్తమై జీహెచ్ఎంసీ చుట్టూ భారీ బందోబస్తును ఏర్పాటు చేసింది. కార్యాలయం లోపలికి వెళ్లాలంటే కూడా అనుమతి తీసుకొని వెళ్లాలంటూ హుకూం జారీ చేయడంతో కార్పొరేటర్లు పోలీసులను అడిగి లోపలికి వెళ్లారు.అప్పటికే భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు గేట్ బయటే నినాదాలు చేస్తూ బైఠాయించారు. కేసీఆర్ గెలిపించిన మేయర్ ఇప్పుడు ఇందిరమ్మ నామస్మరణ చేయడం సిగ్గుచేటన్నారు. సీఎం రేవంత్ కూడా తన ఇంటిపేరు ఎనుములకు బదులు ఇందిరమ్మగా పెట్టుకోవాలంటూ ఎద్దేవా చేశారు. ఈ నిరసనలో కార్పొరేటర్లు సునీత, కవిత, భారతి, సామల హేమ, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాస్టర్ ప్లాన్ తయారైంది మీ పార్టీ ఆఫీసులో.....



### - నారామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ధ్వజం

**కోల్ సిటీ , జూన్ 29:** 'ఒక ఇల్లు కూల్చడం ఎంతో తేలిక కానీ అదే ఇల్లు కట్టుకోవాలంటే సామాన్యుడు ఎంత కష్టపడుతాడో కాంగ్రెస్ పార్టీ వారికి తెలియక.. పద్ధతి, ప్రణాళిక లేక.. మాస్టర్ ప్లాన్ తయారీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చాలా కష్ట పడ్డట్లు ఉన్నారని, ఒక దగ్గర కూర్చొని తమకు అనుకూలంగా తయారు చేసుకుని కార్పొరేషన్ అధికారులకు అప్పగించి పంపిస్తున్నారని' రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ధ్వజమెత్తారు.తానొకటి అడిగితే వారొక సమాధానం చెప్పి ఇంకెంత కాలం తప్పించుకుంటారని ప్రశ్నించారు. రామగుండం నగర పాలక సంస్థ 48వ డివిజన్ పరిధి అడ్డగుంటపల్లిలో టౌన్ ప్లానింగ్ అధికారులు రోడ్ల వెడల్పు పేరుతో కూల్చివేసిన గృహాల బాధితులను ఆదివారం ఆయన కలిసి పరామర్శించారు. కార్పొరేషన్ అధికారుల తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకపడ్డారు.అభివృద్ధికి తాము, తమ పార్టీ వ్యతిరేకం కాదనీ, అది అందరి సమక్షంలో, ఆమోదంతో జరిగితేనే బాగుంటుందనీ, కానీ కాంగ్రెస్ పార్టీ నాయకుల నియంత పోకడలను ఎవరూ కూడా స్వాగతించరన్నారు. నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులు కాంగ్రెస్ నాయకుల దూతలుగా పని చేయడం అత్యంత బాధాకరమన్నారు. ఇండ్లు కోల్పోయిన వారికి మరో దగ్గర పునరావసం గానీ, ఇందిరమ్మ ఇళ్లలో గానీ అవకాశం కల్పిస్తే అందరు సహకరిస్తారని సూచించారు. గోదావరిఖని పుట్టినప్పటి నుంచి ఉన్న అడ్డగుంటపల్లిలో నిరుపేద దళితుల ఇళ్లను కూల్చి వారిని రోడ్డున పడేయడమే అభివృద్ధా అని ప్రశ్నించారు. కూల్చివేతలలో కూడా ఎక్కడ పారదర్శకత లేదన్నారు. బాధితుల ప్రతీ కన్నీటి బొట్టుకు కారణమైన వారికి ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు.ఎన్నో ఆశలు, కలలతో నిర్మించుకున్న భవంతులు, ఇండ్లను వారి కళ్లెదుటే కూల్చుతున్నప్పుడు బాధితులు పడే బాధలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. సామాన్యుడి ఇల్లు కూల్చితే రేపటి నుంచి ఎక్కడ ఉంటాడని తలుచుకుంటేనే దుఃఖం వస్తుందన్నారు. తానొకటి ప్రశ్నిస్తే వాళ్లు తెలివిగా మరో విధంగా సమాధానం ఇచ్చి దాటవేత ధోరణి అవలంబిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఆస్తి నష్టం కలిగిన బాధితులకు ఇందిరమ్మ ఇళ్లలో అవకాశం కల్పించాలనీ, అది ఆయన బాధ్యత కూడా అని అన్నారు. నమ్మి ఓట్లు వేసిన ప్రజలను ముప్పు తిప్పలు పెట్టడం ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే జరుగుతుందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల వరకే వీరి ఆటలు సాగుతాయనీ, తర్వాత ప్రజల వంతు మొదలవుతుందని జోస్యం చెప్పారు. మాస్టర్ ప్లాన్ పేరుతో ఇంత విధ్వంసం మంచిది కాదన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు మారుతి, నీరటి శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్ ఉన్నారు. అలాగే సీపీఐ నాయకులు కందుకూరి రాజారత్నం, శనిగరపు చంద్రశేఖర్, బీఎస్పీ నాయకులు రవికుమార్ తదితరులు కూడా సందర్శించి బాధితులను పరామర్శించారు.

# పాకిస్థాన్ సైన్యానివి తప్పుడు ఆరోపణలు..
# తీవ్రంగా ఖండించిన భారత్



**పాకిస్థాన్** లో శనివారం జరిగిన ఆత్మాహుతి దాడి వెనుక భారత్ హస్తం ఉందని పాక్ సైన్యం చేసిన ఆరోపణలను భారత విదేశాంగ శాఖ కొట్టిపారేసింది. ఆ దాడితో తమకు సంబంధం లేదని స్పష్టం చేసింది. దాడి వెనుక తమ హస్తం ఉందంటూ పాకిస్థాన్ సైన్యం చేస్తున్నవి పూర్తిగా తప్పుడు ఆరోపణలని పేర్కొంది. భారత విదేశాంగ శాఖ ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది.పాక్‌లోని ఖైబర్ పక్తుంఖ్వా ప్రావిన్స్‌లో శనివారం ఈ ఆత్మాహుతి దాడి జరిగిందని, ఈ దాడి నేపథ్యంలో భారత్‌పై నిందలు వేస్తూ పాకిస్థాన్ సైన్యం చేసిన అధికారిక ప్రకటన తమ దృష్టికి వచ్చిందని విదేశాంగ శాఖ తన ప్రకటనలో పేర్కొంది. పాక్ సైన్యం ప్రకటనను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టంచేసింది.కాగా పేలుడు పదార్థాలున్న వాహనంతో ఓ ఉగ్రవాది ఆర్మీ కాన్వాయ్‌పైకి దూసుకెళ్లాడు. దాంతో వాహనంలో భారీపేలుడు సంభవించింది. ఈ పేలుడులో 13 మంది పాక్ సైనికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పౌరులు, ప్రభుత్వాధికారులు కలిపి మరో 24 మందికి తీవ్రగాయాలయ్యాయి. ఇదిలావుంటే.. పాకిస్థాన్‌లోని తాలిబన్ హఫీజ్ గుల్ బహదూర్ గ్రూపునకు చెందిన ఉసూద్-అల్-హర్బ్ ఈ పేలుడుకు బాధ్యత వహిస్తున్నట్లు ప్రకటించింది.

## ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు.. చార్‌ధామ్ యాత్ర 24గంటలు నిలిపివేత.



**ఉత్తరాఖండ్** లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో చార్‌ధామ్ యాత్రను 24గంటలు నిలిపివేస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. గత కొద్దిరోజులుగా ఉత్తరాఖండ్‌లో ఆకస్మిక వరదలు సంభవిస్తున్నాయి. ఉత్తరకాశీలో వర్షం బీభత్సం సృష్టించింది. కుండపోత వర్షానికి అనేక చోట్ల రహదారులు దెబ్బతిన్నాయి. డెహ్రాడూన్ వాతావరణ కేంద్రం జారీ చేసిన భారీ వర్ష హెచ్చరికల నేపథ్యంలో గర్వాల్ కమిషనర్ సూచనల మేరకు చార్‌ధామ్ యాత్రను రాబోయే 24 గంటలు నిలిపివేసినట్లు జిల్లా మేజిస్ట్రేట్ ప్రశాంత్ కుమార్ ఆర్య తెలిపారు. జిల్లాలోని యాత్రికులను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని పోలీసులకు, ఎస్‌డీఎంకు సూచించారు.డెహ్రాడూన్ వాతావరణ శాఖ జారీ చేసిన బులెటిన్ ప్రకారం.. డెహ్రాడూన్, తెహ్రీ, పౌరి, హరిద్వార్, చంపావత్, నైనిటాల్, ఉధమ్ సింగ్ నగర్‌లోని కొన్ని ప్రదేశాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని అంచనా వేసింది. హిమాలయ రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో చాలా చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉన్నది. డెహ్రాడూన్, తెహ్రీ, పౌరి, హరిద్వార్, నైనిటాల్, చంపావత్, ఉధమ్ సింగ్ నగర్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా. ఈ క్రమంలో చాలా ప్రాంతాలకు వాతావరణశాఖ రెడ్ అలెర్ట్‌ని జారీ చేసింది. రాష్ట్రంలోని బాగేశ్వర్ జిల్లాలో ఆరెంజ్ అలెర్ట్ జారీ చేయగా.. ఆరెంజ్ అలర్ట్ జారీ అయ్యింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో భారీ వర్షం మరియు మెరుపులు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఉత్తరకాశి జిల్లాలోని బార్కోట్-యమునోత్రి రహదారిపై సిలాయ్ బాంద్ క్లౌడ్ బరస్ట్ కారణంగా కుంభవృష్టి కురిసింది.ఇప్పటి వరకు తొమ్మిది రోడ్డు నిర్మాణ కార్మికులు గల్లంతయ్యారు. వరద నేపథ్యంలు యమునోత్రి జాతీయ రహదారిని దిగ్బంధించారు. ఎన్‌హెచ్ బార్కోట్ వద్ద అధికారులను అప్రమత్తం చేశారు. అయితే, కేదార్‌నాథ్ యాత్రలో కీలకమైన మార్గమైన రుద్రప్రయాగ్‌లోని సోన్‌ప్రయాగ్-ముంకటియా రహదారి కొండచరియలు విరిగిపడడం కారణంగా మూసివేశారు. భద్రత దృష్ట్యా సోన్‌ప్రయాగ్, గౌరికుండ్ వద్ద యాత్రికుల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. చమోలి, పౌరి, డెహ్రాడూన్, రుద్రప్రయాగ్, ఇతర జిల్లాలతో సహా అనేక జిల్లాలను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. నదులు ప్రమాదకరంగా ఒడ్డున ఉప్పొంగుతుండగా.. నది ఒడ్డున నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పరిపాలన తాజా హెచ్చరిక జారీ చేసింది.

# కుక్క రక్తంతో యువతి క్షుద్రపూజలు




**బెంగళూరు:** మతిస్థిమితం లేకో.. లేదా మరేదైనా పేరాశో కాని బెంగళూరులో ఒక యువతి చేయకూడని పని చేసింది. తన పెంపుడు కుక్కలలో ఒక కుక్క గొంతుకోసి దాని రక్తంతో క్షుద్ర పూజలు చేసినట్టు అనుమానిస్తున్నారు. ఆ యువతి నివసిస్తున్న అపార్ట్‌మెంట్ నుంచి దుర్వాసన వస్తుండటంతో పక్కన ఉన్న నివాసితులు సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.ఈ వారం ఆరంభంలో సదరు యువతి ఈ దారుణానికి పాల్పడినట్టు అనుమా నిస్తున్నారు. చంపిన కుక్క రక్తంతో సదరు యువతి 'తాంత్రిక' పూజలు నిర్వహించినట్టు ఇంటిలోని పరిస్థితుల్ని చూస్తే అర్థమ వుతుందని పోలీసులు అంటున్నారు. ఆ మహిళకు మూడు పెంపుడు కుక్కలు ఉన్నాయి. వాటిలో ఒక దాన్ని చంపి క్షుద్ర పూజలు జరిపినట్టు మున్సిపల్, పోలీస్ అధికారులు భావిస్తున్నారు. మిగతా రెండు కుక్కలు ఇంటిలోని గోడకి కట్టి ఉన్నా యి.నిందితురాలని త్రిపర్ణ పాయక్‌గా గుర్తించారు. ఆ మహిళ తన పెంపుడు లాబ్రడార్ కుక్కను గొంతు కోసి చంపి, ఆ తర్వాత కుక్క శరీరాన్ని ఒక గుడ్డలో చుట్టి ఉంచి, ఫ్లాట్ అన్ని కిటికీలు, తలుపులను మూసివేసి, అపార్ట్‌మెంట్‌కు తాళం వేసి పారి పోయింది. దీంతో అపార్ట్‌మెంట్ దగ్గర నుండి కుళ్ళిన వాసన లికి వెళ్లినప్పుడు కుళ్ళిన కుక్క మృతదేహాన్ని చూశారు. సదరు ఫ్లాట్లో కొన్ని అనుమానాస్పద వస్తువులు కూడా కనిపించాయి. ఇంట్లో అనేక మతపరమైన చిత్రాలు చెల్లాచెదురుగా పడి ఉన్నా యి. దీంతో ఇదేదో ఒక 'తాంత్రిక' పూజ నిర్వహించి ఉంటారని అధికారులు నిర్ధారణకు వచ్చారు.గోడకి కట్టివేసిన మరో రెండు కుక్కలనిఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. మహదేవ్ పుర పోలీస్ స్టేషన్‌లో జంతు హింస, సంబంధిత సెక్షన్ల కింద పోలీసులు మహిళపై కేసు నమోదు చేశారు. ఈ భయంకరమైన పనికి క్షుద్రపూజ నేపథ్యమా లేక నిందితురాలి మానసిక స్థితా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. కాగా, నిందితురాలు పశ్చిమ బెంగాల్‌కు చెందినామె అని, బెంగళూరులో నివసిస్తుందని చెబు తున్నారు.ఈ ఘటన నగరంలో సంచలనంగా మారింది. ఈ వ్యవహారం జంతువుల హక్కులు, పెంపుడు జంతువుల భద్రత గురించి అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. అనేకమంది జంతు ప్రేమికులు, సంస్థలు సోషల్ మీడియాలో తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలనిచేస్తున్నారు.

## రెండో పెళ్లి చేసుకున్న బీజేపీ మాజీ ఎమ్మెల్యే.. పార్టీ నుంచి బహిష్కరణ



**డెహ్రాడూన్:** బీజేపీ మాజీ ఎమ్మెల్యే రెండో వివాహం చేసుకున్నారు. మొదటి భార్యకు విడాకులు ఇవ్వకుండానే మరో మహిళను పెళ్లాడారు. (%దీజీూ జుఃజూవశ్రీం జుఃు-మీూా ాజవతీ ావఉశీఅఌ మీుతీతీఱుస్త్రవ%) దీంతో బహుభార్యత్వానికి వ్యతిరేకంగా అమలు చేసిన యూనిఫాం సివిల్ కోడ్‌ను ఆయన ఉల్లంఘించడంపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్టీ నుంచి ఆయనను బహిష్కరించింది. బీజేపీ పాలిత ఉత్తరాఖండ్‌లో ఈ సంఘటన జరిగింది. హరిద్వార్‌లోని జ్వాలాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సురేష్ రాథోడ్ రెండో పెళ్లి చేసుకున్నారు. సహరాన్‌పూర్‌కు చెందిన నటి ఊర్మిళా సనావర్‌ను తన రెండవ భార్యగా ఆయన పరిచయం చేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.కాగా, ఈ ఏడాది జనవరిలో బహుభార్యత్వానికి వ్యతిరేకంగా యూనిఫాం సివిల్ కోడ్‌ను ఉత్తరాఖండ్‌లోని బీజేపీ ప్రభుత్వం అమలు చేసింది. అయితే మొదటి భార్యకు విడాకులు ఇవ్వకుండానే బీజేపీ నేత సురేష్ రాథోడ్ రెండో పెళ్లి చేసుకోవడంపై విమర్శలు వెల్లువెత్తాయి. 'బీజేపీ తన సొంత నాయకులపై చట్టాన్ని అమలు చేయడం లేదు. ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా యూసీసీని ఒక ఆయుధంగా మాత్రమే ఉపయోగిస్తోంది' అని కాంగ్రెస్ ఆరోపించింది.మరోవైపు ఈ విమర్శలపై బీజేపీ స్పందించింది. రెండో పెళ్లి చేసుకున్న సురేష్ రాథోడ్‌కు నోటీస్ జారీ చేసింది. ఆయన వివరణతో బీజేపీ నాయకత్వం సంతృప్తి చెందలేదని తెలిపింది. 'మీరు పార్టీ క్రమశిక్షణ, సామాజిక ప్రవర్తన నిబంధనలను నిరంతరం ఉల్లంఘించారు. ఉత్తరాఖండ్ బీజేపీ అధ్యక్షుడి ఆదేశాల మేరకు మిమ్మల్ని ఆరు సంవత్సరాల పాటు పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి బహిష్కరిస్తున్నాం' అని ఆ రాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యదర్శి రాజేంద్ర బిష్ట్ ఒక లేఖలో పేర్కొన్నారు.

## ఎయిరిండియా విమాన ప్రమాదంలో కుట్ర కోణంపై దర్యాప్తు : కేంద్రం



**గుజరాత్** : ఎయిరిండియావిమాన ప్రమాదం లో కుట్రకోణంపై కూడా దర్యాప్తు చేయిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వంతెలిపింది. ఇటీవల గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ లో 171 విమానం కూలిపోయి 279 మంది మరణించిన ఘటనలో కుట్ర కోణంపై కూడా తాము దృష్టి సారించామని పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహోల్ చెప్పారు.ఈ విమాన ప్రమాదం కేసును ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ఈ కేసు దర్యాప్తు చేస్తోందని మంత్రి తెలిపారు. పుణేలో జరుగుతున్న ఓ కాన్‌క్లేవ్‌లో మంత్రి మురళీధర్ మోహోల్ మాట్లాడారు. ప్రమాదం స్థలం నుంచి రికవరీ చేసిన బ్లాక్‌బాక్స్ ఆదీనంలో ఉందని, విశ్లేషణ కోసం దానిని విదేశాలకు పంపబోమని స్పష్టంచేశారు.మంత్రి మాట్లాడుతూ.. 'విమాన ప్రమాదంపై పూర్తిస్థాయి దర్యాప్తు ప్రారంభించింది. అన్ని కోణాలను పరిశీలిస్తున్నారు. కుట్ర ఏదైనా ఉందా..? అనే అంశంపై కూడా దృష్టిపెట్టారు. సీసీటీవీ దృశ్యాలను విశ్లేషిస్తున్నారు. రెండు ఇంజిన్లు ఒకేసారి విఫలం కావడం అనేది గతంలో ఎన్నడూ జరగలేదు. ఇది అరుదైన కేసు. దర్యాప్తు నివేదిక వస్తే గానీ రెండు ఇంజిన్లు విఫలం అయ్యాయా..? లేక ఇంధన సరఫరాలో సమస్య తలెత్తిందా అనేది తేలుతుంది. బ్లాక్ బాక్స్‌లోని కాక్‌పీట్ వాయిస్ రికార్డర్‌లో పైలట్ల సంభాషణ నిక్షిప్తమై ఉంది. నివేదిక మూడు నెలల్లో వస్తుంది. ఇప్పుడే దానిపై మాట్లాడటం తొందరపాటు అవుతుంది' అని మురళీధర్ చెప్పారు.విశ్లేషణ కోసం బ్లాక్‌బాక్స్‌ను విదేశాలకు పంపనున్నారనే ప్రచారాన్ని మంత్రి మురళీధర్ కొట్టిపారేశారు. అది ఎక్కడికీ పోదని, దర్యాప్తు సంస్థల కస్టడీలోనే ఉందని చెప్పారు. దేశంలో వినియోగిస్తున్న 33 డ్రీమ్‌లైనర్ విమానాలను డీజీసీఏ ఆదేశాల మేరకు క్షుణ్ణంగా తనిఖీలు చేశారని తెలిపారు. ప్రజలు ఇప్పుడు భయపడటం లేదని, వారు సౌకర్యవంతంగా ప్రయాణిస్తున్నారని అన్నారు.

## వామ్మో.. తమన్నా ఏంది ఇలా తయారైంది.. లుక్ చూసి అంతా షాక్



తెలుగు ప్రేక్షకులని తన నటన, డ్యాన్స్ తో ఎంతగానో ఆకట్టుకున్న ముద్దుగుమ్మ తమన్నా. టాలీవుడ్, కోలీవుడ్‌లో స్టార్ హీరోల సరసన నటిస్తూ తక్కువ సమయంలోనే టాప్ హీరోయిన్లలో స్థానం దక్కించుకుంది. వైవిధ్యమైన పాత్రల్లో మెరిసి, ఫిల్మ్ ఇండస్ట్రీ నుంచి అనేక అవార్డులు కూడా సొంతం చేసుకుంది. చివరిగా ఓదెల 2 చిత్రంతో పలకరించింది. ఈ సినిమా ప్రేక్షకులని అంతగా అలరించలేకపోయింది. అయితే తమన్నా హీరోయిన్‌గా చేస్తూనే అడపాదడపా స్పెషల్ సాంగ్స్‌లో మెరుస్తూ అదరగొడుతుంది. తమన్నా నెక్స్ట్ ప్రాజెక్ట్ అధికారికంగా ఇంకా ప్రకటించలేదు. ఆమె విజయ్ వర్మ అనే వ్యక్తితో ప్రేమలో మునిగి తేలింది. కొన్నాళ్ల పాటు ఇద్దరు సరదాగా కలిసి తిరిగారు. ఏమైందో ఏమో కాని ఇటీవల వారు బ్రేకప్ చెప్పుకున్నట్టు సమాచారం. ఇక ఇదిలా ఉంటే తాజాగా తమన్నా స్టన్నింగ్ లుక్ అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తుంది. పాలఛాయ లాంటి శరీరం, సన్నని నడుము, చూడచక్కనైన రూపంతో పాలరాతి శిల్పంలా కనిపించే తమన్నా ఇప్పుడు చాలా లావుగా గుర్తు పట్టలేనంతగా మారంది. అసలు ఈమె తమన్నానేనా అని కొందరు నోరెళ్లపెడుతున్నారు. ఈవిడ మా ఫేవరేట్ హీరోయిన్ తమన్నా కాదు, మిల్కీ బ్యూటీ ఇలా మారిపోవడం ఏంటి, తమన్నాని ఇలా చూస్తానని ఎప్పుడూ అనుకోలేదు.. అంటూ నెటిజన్లు తమ రియాక్షన్ తెలియజేస్తున్నారు. కొంతమంది అయితే తమన్నా లుక్‌తో కాదు టాలెంట్‌తో ఎదిగింది. మేకోవర్ కావడం ఆమెకు చాలా చిన్న విషయం అంటూ సపోర్ట్ చేస్తున్నారు. తమన్నాపై కొందరు పనిగట్టుకుని బాడీ షేమింగ్‌కి పాల్పడుతున్నారని మండిపడుతున్నారు. తమన్నా ఇటీవల నటించిన సినిమాలు, వెబ్ సిరీస్‌లు ఏవి కూడా ఆమె కెరీర్‌కు అంతగా కలిసి రాలేదు. దీంతో ఏదైనా సినిమా కోసమే ఆమె ఇలా లుక్ మార్చి ఉండొచ్చనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. బాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్ అన్న తేడా లేకుండా అన్ని భాషల్లోనూ హీరోయిన్‌గా అదరగొట్టింది మిల్కీ బ్యూటీ తమన్నా. స్త్రీ 2 లో చేసిన ఐటెమ్ సాంగ్ లో తమన్నా అందచందాలకు ప్రేక్షకులు ఫిదా అయిపోయారు. ఇటీవల అజయ్ దేవ్‌గణ్ 'రైడ్ 2'లోనూ ఐటెమ్ సాంగ్‌తో మెరిసింది.

## ఆ సినిమాతో మొదలు కానున్న రవితేజ మల్టీ ప్లెక్స్.. ఫ్యాన్స్ వెయిటింగ్



స్టార్ హీరోలు మల్టీప్లెక్స్ బిజినెస్‌లలోకి వస్తుండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఏషియన్ సునీల్ టాలీవుడ్ హీరోలందరితోనూ మల్టీ ప్లెక్సులను కట్టించేస్తున్న నేపథ్యంలో ఆ థియేటర్స్‌కి గిరాకి బాగానే ఉంటుంది. ఏఎంబీతో ఏషియన్ –మహేష్ బాబు ప్రయాణం మొదలైంది. ఆ తరువాత బన్నీతో కలిసి ట్రిబుల్ ఏ థియేటర్ ఏర్పాటు చేశారు. ఈ థియేటర్‌లో కూడా సందడి బాగానే ఉంటుంది. ఇప్పుడు వెంకీమామ, రవితేజలు కూడా మల్టీప్లెక్సులను కట్టించేసుకుంటున్నారు. ఇక విజయ్ దేవరకొండతో ఏవీడీ సినిమాస్ ను నిర్మించగా, దీనికి ప్రేక్షకులు బాగానే వస్తున్నారు. అయితే కొన్ని నెలల క్రితం మాస్ మహారాజా రవితేజతో కలిసి ఏసియన్ సంస్థ ఓ మల్టీప్లెక్స్ నిర్మాణాన్ని ప్రకటించింది. హైదరాబాద్ శివారు వనస్థలిపురం ప్రాంతంలో ఈ మల్టీప్లెక్స్ నిర్మాణం పూర్తి స్థాయిలో ముగింపు దశకు చేరుకుంది. ఇంటీరియర్ వర్క్ ప్రస్తుతం జరుగుతోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, జూలైలో ఈ మల్టీప్లెక్స్‌ను గ్రాండ్‌గా ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ మల్టీప్లెక్స్ ప్రారంభోత్సవాన్ని పవన్ కళ్యాణ్ నటించిన హరి హర వీరమల్లుతో ప్రారంభించాలని అనుకుంటున్నారట.. ఈ చిత్రం జూలై 24న విడుదల కానుంది. అదే రోజున రవితేజ మల్టీప్లెక్స్ ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. అయితే, దీనిపై అధికారిక ప్రకటన ఇంకా రావలసి ఉంది. ఈ మల్టీప్లెక్స్‌ను అత్యాధునిక సాంకేతికతతో రూపొందించారు. 57 అడుగుల వెడల్పుతో భారీ స్క్రీన్, డాల్బీ అట్మాస్ సౌండ్ సిస్టమ్, సినిమా ప్రేమికులకు కొత్త అనుభూతిని అందించే విధంగా సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఇప్పటికే టెస్టింగ్ ప్రక్రియ పలు దఫాలు పూర్తయినట్టు తెలుస్తుంది. త్వరలో ముగింపు దశకు చేరుకుందిటాలీవుడ్ ప్రముఖులతో గ్రాండ్ ఓపెనింగ్ నిర్వహించబోతున్నట్లు టాక్ నడుస్తుంది.. ఇటీవల మల్టీప్లెక్స్‌లకు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభిస్తున్న నేపథ్యంలో, రవితేజ మల్టీప్లెక్స్‌కు కూడా ప్రేక్షకాదరణ బాగానే ఉంటుందని భావిస్తున్నారు. మొత్తానికి జూలైలో రవితేజ మల్టీప్లెక్స్ ప్రారంభం, హరి హర వీరమల్లు విడుదల.. ఈ రెండూ కలిపి టాలీవుడ్ ప్రేక్షకులకు ఓ స్పెషల్ ఫీస్ట్‌గా మారనుంది.

## బిగ్ బాస్ నుండి మరో ప్రోమో విడుదల

### ఈ సారి హౌజ్‌లోకి సామాన్యులకి ఛాన్స్.. ఎలా అంటే



మరి కొద్ది రోజులలో తెలుగులో బిగ్ బాస్ సీజన్ 9 ప్రారంభం కానుంది. ఎప్పుడా ఎన్నడా అంటూ ఎదురు చూస్తున్న అభిమానులకి షోపై మరింత ఆసక్తి కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. మళ్లీ కింగ్ నాగార్జున హోస్ట్‌గా బాధ్యతలు చేపట్టనున్న ఈ షోకు సంబంధించిన ప్రోమో ఇప్పటికే ఒకటి విడుదల కాగా, తాజాగా నాగ్ మరో భారీ అప్‌డేట్‌తో అందరిని ఆశ్చర్యపరిచారు. ఇప్పటివరకూ సెలబ్రిటీలు, టీవీ ఆర్టిస్టులు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లకే ఈ హౌస్‌లోకి ఎంట్రీ లభించేది. కానీ ఈ సారి మాత్రం బిగ్ సర్‌ప్రైజ్ ఇచ్చారు. సాధారణ ప్రజలకు కూడా అవకాశం ఇవ్వబోతున్నట్టు షో నిర్వాహకులు అధికారికంగా ప్రకటించారు. ఈ అవకాశాన్ని అందుకోవాలంటేవెబ్‌సైట్‌లో రిజిస్టర్ కావాలి. పేరుతో పాటు మొబైల్ నంబర్ వేరిఫై చేసిన తర్వాత, "మీరు బిగ్ బాస్ హౌస్‌లోకి ఎందుకు రావాలనుకుంటున్నారు?" అనే విషయాన్ని వీడియో రూపంలో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. షార్ట్‌లిస్ట్ అయిన వారికి సెలెక్షన్ ఛాన్స్ ఉంది. ఈ విషయంపై నాగార్జున మాట్లాడుతూ, "ఇప్పటివరకు మీరు బిగ్ బాస్‌ను ఎంతగా ప్రేమించారు! ఆ ప్రేమకి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలనిపించింది. ఈసారి సెలబ్రిటీలు మాత్రమే కాదు%ా% మీరు కూడా బిగ్ బాస్ హౌస్‌లోకి అడుగుపెట్టే ఛాన్స్ ఉంది. తలుపులు తెరచి మీ కోసం ఎదురు చూస్తున్నాయి%ా% రండి!" అంటూ వెల్లడించారు. ఆయన చెప్పిన ఈ మాటలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇటీవల విడుదలైన ప్రోమోలో నాగార్జున మాట్లాడుతూ, "ఆటలో అలసిపోయినవారికి గెలుపు సాధ్యం కాదు. ఇది చదరంగం రణరంగం!" అంటూ బిగ్ బాస్ 9పై ఆసక్తి పెంచారు. గతంలో బాలకృష్ణ లేదంటే విజయ్ దేవరకొండ హోస్ట్ చేస్తారనే వార్తలు వచ్చినా, చివరికి నాగార్జునే మళ్లీ ఈ సీజన్‌ని హోస్ట్ చేయబోతున్నారు. ఈ సీజన్ కోసం ఇప్పటికే పలువురు టీవీ యాక్టర్లు, సినిమా స్టార్స్, పాపులర్ సోషల్ మీడియా ఫిగర్స్‌కు అవకాశం దక్కినట్టు తెలుస్తుంది. ఒప్పందాలు ఖరారైన తర్వాత అధికారిక లిస్టు రాబోతోందని తెలుస్తోంది. ఇప్పుడు సామాన్యులకు కూడా చోటు లభించబోతుండటంతో ఈ సీజన్ మరింత ఇంట్రెస్టింగ్‌గా సాగే సూచనలు కనిపిస్తున్నాయి.

## ఇది నా రేంజ్.. ఐదు నిమిషాలలో క్రియేట్ చేసిన పాటని హాలీవుడ్ వాళ్లు కాపీ కొట్టారు



టాలీవుడ్ టాప్ ప్రొడ్యూసర్ దిల్ రాజు, కొత్త టాలెంట్‌కు ప్రోత్సాహం అందించే లక్ష్యంతో 'దిల్ రాజు డ్రీమ్స్' పేరుతో ఓ కొత్త ప్రొడక్షన్ హౌజ్‌ని ప్రారంభించారు. ఈ వేడుకను హైదరా బాద్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రారంభోత్సవానికి యువ హీరో విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా హాజరయ్యాడు. సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాట్లాడిన దేవి శ్రీ ప్రసాద్ ఆసక్తికర వ్యాఖ్యలు చేస్తూ, తన సంగీత ప్రయాణానికి సంబం ధించిన కొన్ని ముఖ్యమైన విషయాలను పంచు కున్నారు. "ప్రతి ఒక్కరికీ ఫెయిల్యూర్ అనేది తప్పకుండా ఎదురవుతుంది. కానీ క్లాప్ కొడుతున్నప్పుడు, మన ఎనర్జీని అస్సలు తగ్గించకూడదు. నా స్టూడియోలో కూర్చుని ఐదు నిమిషాల్లో ట్యూన్ చేసిన 'ఊ అంటావా మావ' పాటను హాలీవుడ్‌లో ఎవరో కాపీ చేశారు," అని చెప్పారు. ఇది నాకు ఆశ్చర్యంగా అనిపించలేదు కాని ఆనందంగా అనిపించింది. ఐదు నిమిషాల్లో ట్యూన్ చేసిన 'ఊ అంటావా ఒక ఇండియన్ మ్యూజిక్ డైరెక్టర్ ఐదు నిమి షాల్లో ట్యూన్ చేసిన పాటను హాలీవుడ్‌లో కాపీ కొట్టారు అంటే .. అది మన స్థాయిని వాళ్లే నిరూపించారు. ఇప్పుడు వారిపై కేసు వేయాలా వద్దా అనేది ఆలోచిస్తున్నా అని చెప్పారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. హాలీవుడ్‌లో దేశీ శ్రీ పాట కాపీ వ్యవహారం ఇండస్ట్రీలో చర్చనీ యాంశంగా మారింది. అయితే ఆ హాలీవుడ్ చిత్రం ఏది? ఏ పాటలో ఇది జరిగింది? అనే విషయాల్లో ఇంకా స్పష్టత లేదు. దేవి శ్రీ ప్రసాద్ దీని గురించి రాబోయే రోజుల్లో మరింత క్లారిటీ ఇవ్వొచ్చని అభిమానులు ఆశిస్తున్నారు. దేవి శ్రీ ప్రసాద్ సంగీత ప్రయాణం గురించి చెప్పాలంటే 20 ఏళ్ల వయసులో 'దేవి' సినిమా ద్వారా టాలీవుడ్‌లోకి అడుగుపెట్టి, మొదటి సినిమాతోనే తన టాలెంట్‌ను నిరూపించాడు. ఆ తర్వాత వెనతిరిగి చూసుకోకుండా వరుసగా బ్లాక్‌బస్టర్ ఆల్బమ్స్ అందిస్తూ, టాలీవుడ్‌తో పాటు కోలీవుడ్, బాలీవుడ్ ఇండస్ట్రీలలోనూ తనదైన ముద్ర వేసుకున్నాడు. 'పుష్ప' సినిమా ఆల్బమ్ అతనికి పాన్ ఇండియా స్థాయిలో పేరు తీసుకువచ్చింది. డీఎస్పీ పాటని హాలీవుడ్ కాపీ కొట్టింది అంటే తెలుగు సంగీతానికి అంతర్జాతీయంగా గుర్తింపులభించినట్టేననిఅభిమానులుభావిస్తున్నారు

## ఆస్కార్ కమిటీ సభ్యుడిగా కమల్..

### ఏపీ డిప్యూటీ సీఎం ప్రశంసలు



టాలీవుడ్ దిగ్గజం కమల్ హాసన్‌ని ఆస్కార్ అవార్డ్స్ కమిటీ సభ్యుడిగా నియమించిన విషయం తెలిసిందే . ఎన్నో దశాబ్దాలుగా భారతీయ సినిమా రంగంలో అనేక అవార్డులు, జాతీయ, రాష్ట్ర, ఫిలింఫేర్ అవార్డులు గెలుచుకున్న కమల్ హాసన్‌కి ఈ గౌరవం దక్కడం పట్ల అందరు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇతర రంగాలకు చెందిన ప్రముఖులు, అభిమానులు స్వాగతిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం.. పవన్ కళ్యాణ్ కూడా కమల్ హాసను అభినందిస్తూ ప్రశంసలు కురిపించారు. ఈ క్షణం భారతీయ చిత్ర పరిశ్రమకు గర్వకారణమైన క్షణం అంటూ పవన్ సంతోషం వ్యక్తం చేశారు. కమల్ హాసన్ కేవలం నటుడు మాత్రమే కాదు, మంచి ఫిలిం మేకర్ అని అన్నారు. రచన, దర్శకత్వం, నిర్మాణం, పాటలు సహా సినిమాలోని ప్రతి అంశంపై ఆయనలో ఎంతో నైపుణ్యం ఉంది. కమల్ హాసన్ ఆరు దశాబ్దాల విశిష్ట కెరీర్‌ను ప్రస్థావిస్తూ, పవన్ ఆయనను నిజమైన కళాఖండంగా అభివర్ణించడం జరిగింది. మిస్టర్ హాసన్ ప్రభావం జాతీయ సరిహద్దులకు మించి విస్తరించింది. నటుడిగా, కథకుడిగా , దర్శకుడిగా ఆయన ప్రతిభ, బహుముఖ ప్రజ్ఞ, దశాబ్దాల అనుభవం భారతీయ సినిమా సహా ప్రపంచ సినిమాపై శాశ్వత ప్రభావాన్ని చూపిందంటూ పవన్ కళ్యాణ్ ప్రశంసా పత్రంలో రాసుకొచ్చారు. ఇక కమల్ హాసన్‌తో పాటు ఆయుష్మాన్ ఖురానా కూడా ఆస్కార్ అకాడమీ సభ్యులలో ఒకరిగా ఎంపికయ్యారు. ది అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్స్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ తాజాగా విడుదల చేసిన 2025 సభ్యత్వ జాబితాలో వీరిద్దరికీ చోటు దక్కడం విశేషం. భారతీయ సినీ రంగానికి ఇది మరింత గౌరవాన్ని తీసుకురావడమే కాకుండా, ఈ ఇద్దరు నటుల ప్రతిభకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కిందని పలువురు కామెంట్స్ చేశారు. వీరితో పాటు స్టార్ డైరెక్టర్ పాయల్ కపాడియా, ఫ్యాషన్ డిజైనర్ మాక్సిమా బసు కూడా అస్కార్ అకాడమీకి ఎంపికయ్యారు. ఈ జాబితాలో మొత్తం 534 మందికి సభ్యత్వ ఆహ్వానం అందగా, అందులో 19 విభాగాలకు చెందిన నిపుణులకు చోటు దక్కింది. కొత్తగా ఆహ్వానం పొందిన వారిలో 41 శాతం మహిళలు ఉన్నారు. వచ్చే ఏడాది మార్చి 15న ఆస్కార్ అవార్డు వేడుక జరగనుంది

## నాగ చైతన్యకు ఐదు కథలు చెప్పా.. కానీ



టాలీవుడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరి గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. హీరోగా కెరీర్ ను మొదలపెట్టిన వెంకీ.. తొలిప్రేమ సినిమాతో డైరెక్టర్ గా మారిన వెంకీ అట్లూరి.. మొదటి సినిమాతోనే భారీ విజయాన్నిఅందుకున్నాడు. ఇక ఈ సినిమా తరువాత వెంకీ నాలుగు సినిమాలు తెరకెక్కించాడు. మిస్టర్ మజ్ను, రంగ్ దే, సార్, లక్కీ భాస్కర్ సినిమాలతో ఇండస్ట్రీలో తనకంటూ ఒక మంచి పేరును తెచ్చుకున్నాడు. ముఖ్యంగా సార్, లక్కీ భాస్కర్ సినిమాలతో వంద కోట్ల క్లబ్ లో చేరాడు. ఇక ప్రస్తుతం వెంకీ.. సూర్యతో ఒక సినిమాను తెరకెక్కిస్తున్నాడు. సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్న ఈ సినిమా ఈమధ్యనే పూజా కార్యక్రమాలను పూర్తి చేసుకొని సెట్స్ మీదకు వెళ్ళింది. ఇక సూర్య సినిమా తరువాత వెంకీ .. నాగ చైతన్యతో ఒక సినిమా చేస్తున్నట్లు టాక్ నడుస్తోంది. ఇక తాజాగా వెంకీ అట్లూరి ఒక ఇంటర్వ్యూలో నాగ చైతన్య గురించి చెప్పుకొచ్చాడు.' మీరు నమ్మరు కానీ, నేను చేసిన ఐదు సినిమా కథలను మొదట నాగచైతన్యకే వినిపించాను. తొలిప్రేమ దగ్గర నుంచి లక్కీ భాస్కర్ వరకు అన్ని కథలను చైకు వినిపించాను. డేట్స్ అడ్జెస్ట్ అవ్వక, వేరే ఇతర కారణాల వలన మేము కలిసి పనిచేయలేదు' అని చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి. మీరు నమ్మరు కానీ, నేను చేసిన ఐదు సినిమా కథలను మొదట నాగచైతన్యకే వినిపించాను. ఇక దీంతో వీరి కాంబోలో ఒక సినిమా వస్తే బావుంటుందని నెటిజన్స్ కామెంట్స్ పెడుతున్నారు. ఇక ఈ వార్త విన్నాక కొంతమంది మంచి ఛాన్స్ లను వదులుకున్నాడు. ఆ సినిమాలు చేస్తే ఇప్పటికే స్టార్ హీరో అయ్యిపోయేవాడు అని అంటుండగా.. ఇంకొందరు మంచి పని అయ్యింది.. లేకపోతే హిట్ అయ్యే నేను చేసిన ఐదు సినిమా కథలను మొదట నాగచైతన్యకే వినిపించాను. ఇక దీంతో వీరి కాంబోలో ఒక సినిమా వస్తే బావుంటుందని సినిమాలు కూడా ఫ్లాప్ అయ్యాయి అని కామెంట్స్ పెడుతున్నారు. ఇక చై కెరీర్ గురించి చెప్పాలంటే తండేల్ లాంటి హిట్ తో జోరు పెంచేసిన చై .. ప్రస్తుతం విరూపాక్ష సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న కార్తీక్ వర్మ దండు దర్శకత్వంలో సినిమా చేస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. త్వరలోనే ఈ సినిమా రిలీజ్‌కు రెడీ అవ్వనుంది.

## ఈ నగరానికి ఏమైంది' సినిమాకి సీక్వెల్‌ను ప్రకటించిన తరుణ్ భాస్కర్




టాలీవుడ్ యువ దర్శకుడు 'పెళ్లి చూపులు', 'ఈ నగరానికి ఏమైంది', 'కీడా కోలా' వంటి విభిన్న చిత్రాలతో తనదైన ముద్ర వేసిన తరుణ్ భాస్కర్ చాలా రోజులకు కొత్త సినిమాను అనౌన్స్ చేశాడు. తన కెరీర్‌లో మర్చిపోలేని చిత్రంగా నిలిచిన 'ఈ నగరానికి ఏమైంది' సినిమాకు సీక్వెల్‌ను తీసుకురాబోతున్నట్లు ప్రకటించాడు. ఈఈ రిపీట్ అంటూ రాబోతున్న ఈ చిత్రంలో ఫస్ట్ పార్ట్‌లో నటించిన నటులు విశ్వక్ సేన్‌తో పాటు అభినవ్ గోమఠ, సుశాంత్ రెడ్డి, వెంకటేశ్ కాకుమన్ ఈ సినిమాలో కూడా లీడ్ రోల్స్‌లో నటించబోతున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను సురేష్ ప్రోడక్షన్ బ్యానర్‌పై దగ్గుబాటి సురేష్ బాబు, సృజన్ యరబోలు, సందీప్ నాగిరెడ్డి నిర్మించబోతున్నారు. వివేక్ సాగర్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు. ఫస్ట్ పార్ట్‌కి ఉన్న విపరీతమైన పాపులారిటీ ఉండడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి.